
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 82 | ది.2-6-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


**ఏపీలో హోరా హోరీగా సాగిన ఎన్నికల్లో ఫలితం పైన ఉత్కంఠ పెరుగుతోంది. ఇప్పటికే జగన్ 2019 కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. చంద్రబాబు తమదే అధికారం అంటూ విశ్వాసంతో ఉన్నారు. కూటమి, వైసీపీలో గెలుపు పై ధీమా కనిపిస్తున్నా.. లోలోపల మాత్రం ఆందోళన కొనసాగుతోంది. ఈ సమయంలోనే ఎగ్జిట్ పోల్స్ ఓటరు తమ అంచనాలతో ముందుకు వచ్చాయి. ప్రజా మద్దతు ఎవరితో తేల్చేసాయి. అధికారికంగా వెల్లడించేందుకు సిద్దమయ్యాయి. హోరా హోరీ పోరు ఏపీ ఎన్నికల్లో టీడీపీ కూటమి, వైసీపీ మధ్య హోరా హోరీ పోరు సాగింది. పోలింగ్ సరళి పైన రెండు వైపులా క్షేత్ర స్థాయి నుంచి పూర్తి స్థాయి లో సమీక్షజరిగింది. తమకు దక్కే సీట్ల పైన జగన్, చంద్రబాబు పూర్తి క్లారిటీతో ఉన్నారు. పార్టీల అధ్యక్షులుగా ఏం చెప్పాలో పార్టీ నేతలతో అదే చెబుతున్నారు. కానీ, వాస్తవం ఏంటనేది ఇద్దరికీ స్పష్టత ఉంది. సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు పోలింగ్ జరిగిన నాడే కొన్ని ప్రముఖ సర్వే సంస్థలతో ఎగ్జిట్ పోల్స్ చేయించారు.**

(వార్తాప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ఓటింగ్ సరళి పైన ఒక స్పష్టత కు వచ్చారు. పలు సంస్థలు ఇచ్చిన నివేదికలను క్రోడీకరించి పూర్తి స్పష్టత తెచ్చుకున్నారు. అయితే..ఈ సారి ఏపీలో ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థల సమర్థతకు పరీక్షగా నిలుస్తున్నాయి. సర్వే సంస్థలు తేల్చేసాయి తెలుగు రాష్ట్రాలు కేంద్రంగా పని చేసే ఎనిమిది ప్రధాన సర్వే సంస్థలు ఫలితం పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చాయి. ఓటరు పల్స్ తెలుసకోవటం కష్టంగా మారిందని సర్వే సంస్థల ప్రతినిధుల సమాచారం. అయితే, ప్రతీ ఎన్నికల్లో వాస్తవ లెక్కలు అందించే సంస్థలుగా గుర్తింపు పొందిన ప్రముఖమైన రెండు సంస్థలు మాత్రం ఏపీలో వార్ ఒన సైడ్ గానే జరిగిందని నిర్ధారణకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. పోలింగ్ జగన్ ఐప్యాక్ సంస్థ సమావేశంలో తమకు 2019 కంటే ఎక్కువ సీట్లు వస్తాయంటూ ధీమా వ్యక్తం చేసారు.జగన్ కు ఐప్యాక్ తో పాటుగా నిఘా, తమ సొంత మీడియా సంస్థ, మరో మూడు సర్వే ఏజెన్సీల నివేదికల ఆధారంగా పోలింగ్ కేంద్రాల నుంచి తెప్పించుకున్న లెక్కల పైన పూర్తిగా కసరత్తు చేసిన తరువాతనే జగన్ ఈ ప్రకటన చేసారని పార్టీ నేతలు చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ నుంచి గెలుపు ఖాయమని చెబుతున్నా..తమ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనేది ఆ పార్టీ ముఖ్యులు చెప్పటం లేదు. అయితే, మహిళా ఓట్ బ్యాంక్ –పెరిగిన రెండు శాతం ఓటింగ్ లో ఎక్కువగా గ్రామీణ స్థాయిలో పెరుగుదుల కనిపిస్తుండటంతో వైసీపీ నేతల్లో ధీమా కనిపిస్తోంది. అదే సమయంలో ప్రభుత్వం పైన ఉన్న వ్యతిరేకత..పలు వర్గాల్లో ఉన్నఆగ్రహం పూర్తిగా తమకు అనుకూల ఓటుగా మారిందనేది టీడీపీ అంచనా. కొన్ని సంస్థలు తమ విశ్వసనీయతను కాపాడుకొనేందుకు హోరా హోరీ పోరుగా ఎగ్జిట్ పోల్స్ ఫలితాల ద్వారా వివిధ మీడియా సంస్థలు తమ అభిప్రాయాన్ని వెల్లడించాయి.

–విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :




# హోరా హోరీగా ఎగ్జిట్ పోల్స్








**ఇండియా టీవీ ( ఏపీ లోక్ సభ)**
వైఎస్సార్‌సీపీ – 3–5
టీడీపీ కూటమి – 20–25
ఇతరులు – 0

**ప్రిజమ్**
వైఎస్సార్‌సీపీ – 60
టీడీపీ కూటమి – 110
ఇతరులు – 0

**టుడేస్ చాణక్య ( ఏపీ లోక్ సభ)**
వైసీపీ– 3 + 3
టీడీపీ కూటమి – 22 + 3
ఇతరులు – 0

**చాణక్య స్ట్రాటజీస్**
వైసీపీ – 39–49
టీడీపీ కూటమి – 114–125
ఇతరులు – 0

**ఎస్ఏఎన్ సర్వే**
వైఎస్సార్‌సీపీ – 48
టీడీపీ కూటమి – 127
ఇతరులు – 0

**రైజ్ ఎగ్జిట్ పోల్**
వైఎస్సార్‌సీపీ – 48–60
టీడీపీ కూటమి– 113–122
ఇతరులు – 0–1

**కేకే ఎగ్జిట్ పోల్స్**
వైఎస్సార్‌సీపీ – 14
టీడీపీ కూటమి – 161
ఇతరులు – 0

ఏబీపీ సీఓటర్ ఎగ్జిట్ పోల్స్ ( ఏపీ లోక్ సభ)
వైఎస్సార్‌సీపీ– 0–4
టీడీపీ కూటమి– 21–25
ఇతరులు– 0

**ఏబీపీ- సీ ఓటర్**
వైఎస్సార్‌సీపీ – 97– 108
టీడీపీ కూటమి– 67–78
ఇతరులు – 0

**ఎస్ - జీఈడీ సర్వే**
వైఎస్సార్‌సీపీ –36
టీడీపీ కూటమి –139
ఇతరులు – 0

**సీఎన్ఎన్ న్యూస్ -18 ( ఏపీ లోక్ సభ)**
వైఎస్సార్‌సీపీ – 5–8
టీడీపీ కూటమి – 19–22
ఇతరులు – 0

**ఆరా ఎగ్జిట్ పోల్స్**
వైఎస్సార్‌సీపీ – 94–104
టీడీపీ కూటమి – 71–81
ఇతరులు – 0

**ఆరా ఎగ్జిట్ పోల్స్ (ఏపీ లోక్ సభ)**
వైఎస్సార్‌సీపీ – 13–15
టీడీపీ కూటమి – 10–12
ఇతరులు – 0

**భారత్ పొలిటికల్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ సెంటర్**
వైఎస్సార్‌సీపీ – 112–143
టీడీపీ కూటమి – 32–63
ఇతరులు – 0

**పీపుల్ పల్స్**
వైఎస్సార్‌సీపీ – 45–60
టీడీపీ – 95 –110
జనసేన – 14–20
బీజేపీ– 02–05
ఇతరులు – 0

**పార్థ ఎగ్జిట్ పోల్స్**
వైఎస్సార్‌సీపీ – 110– 120
టీడీపీ కూటమి – 55 –65
ఇతరులు – 0

**పయనీర్ పోల్ స్ట్రాటజీస్**
వైఎస్సార్‌సీపీ – 31
టీడీపీ కూటమి – 144
ఇతరులు – 0

**టీవీ 9 పోల్ స్ట్రాట్ ఎంపీ స్థానాలు (25)**
వైఎస్సార్‌సీపీ – 13
టీడీపీ కూటమి – 12
ఇతరులు – 0

**పీటీఎస్ గ్రూప్**
వైఎస్సార్‌సీపీ – 44 – 47
టీడీపీ కూటమి – 128–131
ఇతరులు – 0

**చాణక్య ఎక్స్**
వైఎస్సార్‌సీపీ – 47
టీడీపీ కూటమి – 109
హోరాహోరీ – 19
ఇతరులు – 0

## చల్లబడుతోన్న ఏపీ - పలుచోట్ల వర్షాలు..!



**అమరావతి,జూన్ 1 (వార్తాప్రభ) :** వేసవి ఎండ వడగాల్పులతో వేడెక్కిపోయిన ఎపి చల్లబడుతోంది. ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాం తాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుండే విశాఖపట్నం, కాకినాడ, శ్రీకాకుళం, కోనసీమ జిల్లాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురుస్తోంది. మెరుపులు, ఈదురు గాలుల ధాటికి చెట్లు, విద్యుత్ స్థంభాలు కూలిపోయాయి. దీంతో, పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి రుతుపవనాల రాక పై వాతావరణ శాఖ వివరాల ప్రకారం %రాష్ట్రాన్ని నైరుతీ తాకనుంది. జూన్ 4 న వర్షాలు ప్రారంభమవుతాయి. మొదట రాయలసీమకి రుతుపవనాలు చేరుకుంటాయి. రుతుపవనాల రాకను తెలిపే పశ్చిమ %–% నైరుతీగాలులు రానున్న మూడు రోజుల్లో రాయలసీమ జిల్లాల్లోకి ప్రవేశించనుంది. మరో మూడు రోజుల వరకు రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు, పిడుగులు ఉంటాయి. నేటి రాత్రి నుంచి వర్షాలు పుంజుకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. కోస్తా ఆంధ్రలో మాత్రం కోస్తా ఆంధ్రలో మాత్రం వేడి వాతావరణం ఉంటుంది. సముద్రానికి దూరంగా ఉన్న భాగాల్లో మధ్యాహ్నం, సాయంకాలం వర్షాలు అలాగే సముద్రానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో తెల్లవారుజామున వర్షాలను చూడగలం. కోస్తాంధ్రలో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాలకి జూన్ మూడో వారం వరకు వేచి ఉండాల్సిన అవసరం ఉంది.

## పల్నాడులో ఐదు రోజులు దుకాణాల బంద్

**గుంటూరు జిల్లా ,జూన్ 1 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లాలో ఎన్నికల పోలింగ్ రోజున, 14, 15 తేదీల్లో ఘర్షణలు జరిగిన నేపథ్యంలో ఓట్ల లెక్కింపునకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. 144 సెక్షన్ పక్కాగా అమలు చేస్తామని చెబుతూ ముందస్తుగా ఐదు రోజులపాటు దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరోతేదీ వరకు దుకాణాలను మూసివేయాలని జిల్లా ఎస్పి మల్లికా గర్గ్ వ్యాపారులకు సూచించారు. ఈ మేరకు పల్నాడు జిల్లా చాంబరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంగీకరించారు. ఎస్పి ఇచ్చిన ఆదేశాల మేరకు వ్యాపారాలు మూసివేస్తున్నట్టు నరసరావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి రామకృష్ణ, కోశాధికారి పచ్చిపులుసు జగన్నాథరావు తెలిపారు. అయితే ఓట్లలెక్కింపునకు మూడు రోజుల ముందుగానే దుకాణాలను మూసివేయాలని అధికారులు ఇచ్చిన ఆదేశాలపై విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం కేంద్ర పారామిలటరీ దళాలు, ఎపిఎస్‌పి, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు దళాలకు చెందిన దాదాపు రెండు వేల మంది వరకు పల్నాడు జిల్లాలో గస్తీ కాస్తున్నాయి. ఫలితాలు వచ్చిన తరువాత ఏ పార్టీ గెలిస్తే మరో పార్టీ ప్రత్యర్థులపై దాడులకు దిగే అవకాశముందని నిఘా వర్గాలు ఇచ్చిన హెచ్చరికలతో భద్రతా దళాలను దాదాపు 20 రోజులుగా కొనసాగిస్తున్నారు. ఘర్షణలు అనంతరం అదనపు బలగాలు కూడా వచ్చాయి. పోలీసుల వైఫల్యంపై సిట్ దర్యాప్తు ప్రారంభించిన తరువాత ఆయా కేసుల్లో అరెస్టుల పర్వం ప్రారంభమయ్యింది. పోలింగ్ రోజున, తరువాత జరిగిన ఘర్షణలకు సంబంధించి 166 కేసులు నమోదు చేశారు. 1200 మందిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు సామాన్య ప్రజలకు ఇరకాటంగా మారింది. ఏకంగా ఐదు రోజుల పాటు దుకాణాల మూసివేత వల్ల ప్రజలు,వ్యాపారులు, హమాలీలు, చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు.

## సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు

- అనారోగ్య కారణాలతో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా దూరం

**హైదరాబాద్,జూన్ 1 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ మాజీ చీఫ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ హాజరు కావడంలేదు. అనారోగ్య కారణాలతో తెలంగాణ టూర్ ను సోనియా రద్దు చేసుకున్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరు కావాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీని ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానాన్ని మన్నించిన సోనియా గాంధీ.. వేడుకలకు హాజరవుతానని మాటిచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం సోనియా గాంధీ హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న సోనియా ఈ టూర్ విషయంలో తన వ్యక్తిగత వైద్యుడి సలహా కోరారు. సోనియా ఆరోగ్యం దృష్ట్యా ఈ ప్రయాణం మానుకుంటేనే మేలని వైద్యుడు చెప్పడంతో తెలంగాణ టూర్ ను ఆమె రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అనారోగ్య కారణాలతో రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా హాజరు కావడంలేదని ఏఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది.

## విజయవాడలో డయేరియా మరణాలు ఆందోళనకరం : చంద్రబాబు

- డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది మృతి



**విజయవాడ, జూన్ 1 (వార్తాప్రభ) :** విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కలుషిత నీరు సరఫరా కారణంగానే ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదని అన్నారు. కలుషిత నీటిపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించాలని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా టీడీపీ అధినేత ప్రభుత్వాన్ని కోరారు.

## ఏపీలో మూడు రోజులపాటు వైన్ షాపుల బంద్

- జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా మూతపడనున్న మద్యం షాపులు
- ఓట్ల లెక్కింపు సందర్భంగా ప్రభుత్వ నిర్ణయం
- కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా సాగేందుకేనని డీజీపీ వెల్లడి



**గుంటూరు,జూన్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు, అల్లర్లు చెలరేగకుండా ముందుజాగ్రత్త చర్యగా మూడు రోజుల పాటు వైన్స్ షాపులను బంద్ చేయాలని ఆదేశించింది.జూన్ 4 న కౌంటింగ్ జరగనున్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో జూన్ 3 నుంచి 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మద్యం షాపులను మూసివేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీజీపీ వివరించారు.అదేవిధంగా హోటళ్లు, లాడ్జిలలో తనిఖీలు చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని జిల్లాల సిబ్బందిని ఆదేశించారు.సోషల్ మీడియాపై ఓ కన్నేసి ఉంచాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు..


**శ్రీ కో -ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నెం. సి -911**
12-1-41,జవహర్ వీధి, కాకినాడ. ఫోన్ 0884 - 2367272

**మహా జన సభ మీటింగ్ నోటిస్**

23-06-2024ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు శ్రీ బ్యాంకు మహాజన సభ కాకినాడ శ్రీ బ్యాంకు బిల్డింగ్ నందు ఈ దిగువ విషయములు చర్చించి తీర్మానించుటకు గాను సమావేశము జరుపుటకు నిర్ణయించడమైనది కావున గౌరవ సభ్యులు అందరూ ఈ మహాజన సభ కు హాజరు కావలసినది గా కోరడమైనది

**చర్చనీయాంశములు**

1. 2023-2024 సంవత్సరమునకు వార్షిక నివేదిక సమర్పణ
2. 2023-2024 సంవత్సరమునకు ఆడిట్ రిపోర్ట్ అమోదించుట
3. 2023-2024 సంవత్సరమునకు సంబందించిన లాభములు కేటాయించుట
4. చైర్మన్ గారి చే ప్రవేశ పెట్టబడే ఇతర విషయములు మరియు పాలక వర్గ సభ్యుల అనుమతితో
5. 2024-2025 సంవత్సరమునకు బడ్జెట్ ఆమోదం.

వై. ఎల్. చౌదరి, సి ఇ ఒ | సి. హెచ్.ఎస్. ఎస్. ఆర్. కె. చౌదరి. చైర్మన్

కాకినాడ -02-06-2024

## వార్తాప్రభ - పంచాంగం

**ఆదివారము, జూన్ 2, 2024**



**రాహుకాలం** - 17:09 నుండి 18:48 వరకు

**యమగండం** - 12:14 నుండి 13:53 వరకు

**అమృత ఘడియలు** - 23:26 నుండి 00:55, జూన్ 03 వరకు

**దుర్ముహూర్తం** - 16:46 నుండి 17:38 వరకు

**తిథి** - ఏకాదశి 02:42 వరకు

**నక్షత్రం** - రేవతి 01:40 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు ద్వాదశ రాశులపై ధనిష్ఠ, శతభిషా నక్షత్రాల ప్రభావం ఉంటుంది. ఈ సందర్భంగా మేషం నుంచి మీన రాశుల వారికి ఏ మేరకు అదృష్టం రానుంది. 12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా ఖరీదైన రోజు అవుతుంది. మీ ఖర్చుల పెరుగుదల గురించి మీరు ఆందోళన చెందుతారు. మీరు కోరుకోకపోయినా బలవంతంగా భరించవలసి ఉంటుంది. మీ వ్యాపార ప్రణాళికలు కొన్ని ఊపందుకుంటాయి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు సమాజంలో కీర్తి, గౌరవం పెరుగుతాయి. మీరు కొన్ని విజయాలతో సంతోషంగా ఉంటారు. మీ పాత పొరపాట్లను పునరావృతం చేయొద్దు. లేకుంటే మీరు తరువాత సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో శుభ ఫలితాలను పొందుతారు. మీ కెరీర్ గురించి చాలా కాలంగా ఆలోచిస్తే, మీరు దానిలో ఒక జంప్ చూస్తారు. మీలో దాగి ఉన్న టాలెంట్ ప్రజల ముందుకు రావచ్చు. వ్యాపారం చేసే వ్యక్తులు చిన్న లాభాలను సంపాదించడానికి పెద్ద లాభాలను ఆర్జించే అవకాశాన్ని కోల్పోకూడదు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు మిగతా రోజుల కంటే చాలా బాగుంటుంది. మీ తోబుట్టువుల మీద ఆధారపడి డబ్బు సంబంధిత ప్రణాళికలు వేయకండి. మీరు కార్యాలయంలో ఏదైనా పనిలో తొందరపడకుండా ఉండాలి. లేకుంటే మీరు పొరపాటు చేయొచ్చు.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది. మీరు బంధువు బోధనలను అనుసరించడం ద్వారా మంచి పేరు సంపాదిస్తారు. ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను అస్సలు విస్మరించొద్దు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ ఆస్తిని పెంచుకునే అవకాశం ఉంది. మీ ఆస్తికి సంబంధించిన ఏదైనా విషయం పరిష్కరించబడుతుంది. మీ నాయకత్వ ప్రయత్నాలు మెరుగుపడతాయి. కానీ మీరు ఆరోగ్యం కారణంగా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా కష్టంగా ఉంటుంది. మీరు తొందరపడి ఏ పని చేయకుండా ఉండాలి. ఏ విషయంలోనూ పెద్ద రిస్క్ తీసుకోకండి. లేకుంటే సమస్యలు తలెత్తొచ్చు. సన్నిహితుల మాటలు నమ్మాల్సిందే. మీ దినచర్యను కొనసాగించాలి.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా సాధారణంగా ఉంటుంది. సామాజిక రంగాలలో పనిచేసే వ్యక్తులు ఈరోజు ఏదో ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొంటారు. ఆకస్మిక ధనలాభం కారణంగా మీ ఆనందానికి అవధులు ఉండవు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** రాశి వారు ఈరోజు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలను తీసుకోకుండా ఉండాలి. ఉద్యోగులకు ప్రమోషన్ రావడంతో ఆనందంగా ఉంటుంది. మీరు కొన్ని ప్రజా సంబంధాల నుండి కూడా ప్రయోజనం పొందుతారు. వ్యాపారులకు ఈరోజు మంచి ఫలితాలొస్తాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా శక్తివంతంగా ఉంటారు. మీ-రు ఏదైనా పనిని భాగస్వామ్యంతో చేయడం మంచిది. ఈరోజు కుటుంబంలో కొన్ని శుభకార్యాలు జరగడం వల్ల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మీరు కొన్ని కొత్త పథకాల ప్రయోజనాలను పొందుతారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు ఈరోజు చాలా మంచిగా ఉంటుంది. కొన్ని పనుల్లో మీరు పూర్తి విజ్ఞత చూపుతారు. మీ సంపద కూడా పెరుగుతుంది. మీ బంధువుల నుండి పూర్తి మద్దతు పొందుతారు. మీ కుటుంబంలోని సీనియర్ సభ్యులతో కొన్ని చిరస్మరణీయ క్షణాలను పంచుకుంటారు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో కళాత్మక రంగానికి సంబంధించిన వ్యక్తులకు చాలా మంచిగా ఉంటుంది. మీ వ్యక్తిగత జీవితంలో కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని వినొచ్చు. ఉద్యోగులు కార్యాలయంలో గౌరవాన్ని పొందడం వల్ల ఆనందంగా ఉంటుంది.

## ఘనంగా హనుమత్ జయంతి హోమం అన్నదాన కార్యక్రమంలు



**విసన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల గ్రామానికి చెందిన నెక్కలపు రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన కుమారుడు నాగేశ్వరరావు జయలక్ష్మి దంపతులు మీడియాతో మాట్లాడుతూ వైజాగ్ లో మేము కాంట్రాక్ట్ రంగంలో స్థిరపడిన జన్మభూమిపై మక్కువతో తాము ఈ శుభదినాన అన్నదాన కార్యక్రమాన్ని 2000 మందికి నిర్వహించామని చెప్పారు. తమ కుటుంబ సభ్యులు తండ్రి నాగేశ్వరరావు, సాయి లక్ష్మి ల జ్ఞాపకార్థం తాము జన్మించిన తాత కుంట్ల గ్రామంలో హనుమత్ జయంతి శుభ జనం నందు జరుపుకోవడం సంతోషంగా ఉన్నది అన్నారు . భజనలు పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు.గ్రామ ప్రముఖులు ఎన్ టీ వెంకటేశ్వరరావు వీరమాచినేని కృష్ణ ప్రసాద్ , తిరుపతి నారాయణ కళాశాలల డీన్ జాలిపర్తి కొండలరావు సంధ్య దంపతులు, శివరామకృష్ణ శ్రీను మురళి నరసింహారావు తదితరు పాల్గొన్నారు. దేశంలోనే మూడవ సూర్య దేవాలయమైన నరసాపురం గ్రామ శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మోత్సవంలో భారీగా జరిగిన హోమ%శీ% అనంతరం వేద పండితులు మాట్లాడుతూ హిందూ మతంలో అనేక గ్రంథాలు సకల కళాభిరాముడు శ్రీరాముని ఆశీర్వాదం పొందాలనుకుంటే ముందుగా హనుమంతుని మనసా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం ప్రార్థించాలని మన పురాణాలు చెపుతున్నాయన్నారు. పురాతన సామెత ఒకటి ఉందని ఒకరి దుఃఖం మరియు కష్టాలను తీర్చడానికి శ్రీరాముడు మనకు సహాయం చేయటానికి మనం పవనపుత్ర హనుమాన్ ప్రసన్నత ద్వారానే పొందగలమని అందువలననే పుణ్యదినమైన శ్రీ హనుమాన్ జయంతి పండుగను ప్రతి ఒక్క రామ భక్తుడు హనుమంతుని దీవెనలు కోరుతూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ఉండటం జరుగుతుందన్నారు.హనుమంతుని ప్రార్థించడం వలన మన మనసులలో భయాన్ని దూరం చేసుకోవచ్చుని సంకటమోచన హనుమాన్ శ్రీ రామునికి ఇష్టమైన ప్రప్రదమమైన భక్తుడు కాబట్టి ముందుగా హనుమంతుని ప్రసన్నం చేసుకునేందుకు రామనామ కీర్తనలను భక్తితో ఆలపించి ముందుగా ఆంజనేయుని ఆశీర్వాదాలతో శ్రీరాముని దయ కృపా కటాక్ష వీక్షణాలను పొందేందుకు పరం పద సోపానాలుగా హనుమంతుని ఆశీర్వచనాలు ద్వారా కలుగుతాయని చెప్పారు.హనుమాన్ చాలీసా పారాయణం దుఃఖాన్ని పోగొట్టడంలో మరియు మనసును దృఢంగా భయం లేకుండా ఉంచడంలో ఆనంద సాగరంలో శ్రీ రామభక్తిలో తేలియాడేందుకు సహాయపడుతుందన్నారు.ప్రపంచవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఉత్సవంగా భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమత్ జయంతిని అందరూ జరుపుకోవడం మొన్నటి త్రేతాయుగం నిన్నటి ద్వాపరయుగం నేటి కలియుగం లో పరంపరగా జరుగుతుందన్నారు. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు కుటుంబ సభ్యులు హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హనుమత్ జయంతి





**పెడన,జూన్ 1 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఉపాలయము నందు అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు 25 రకాల ద్రవ్యములతో శ్రీ అభయాంజనేయ స్వామివారికి అభిషేకాలు, సింధూరం పూజ, తమలపాకుల అర్చన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి వారి ఆధ్వర్యంలో 50 మంది మహిళలు సుందరకాండ, హనుమాన్ చాలీసా అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. పెడన మరియు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తమ్మన వెంకట సుబ్బారావు అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న కార్యదర్శి కోడూరి రమేష్ సభ్యులు తాడేపల్లి రామకృష్ణ, జల్లూరి శ్యామ్ కొల్లూరి భాస్కర్ పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొమ్మూరి శారద, కొల్లూరి మంజులత అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి కార్యనిర్వాక అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ కార్యదర్శి కొమ్మూరి సుమన ఉపాధ్యక్షురాలు జవ్వాజి మాధవి కార్యవర్గ సభ్యులు కొల్లూరి అపర్ణ,కొత్త ప్రసన్నలక్ష్మి, కొల్లిపర సుందరి కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ టి) చైర్మన్ కొల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల కలవగుంటలో హనుమాన్ జయంతి



**పెడన,జూన్ 1 (వార్తాప్రభ) :** పెడన మండలం ఉప్పలకలవగుంట గ్రామంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరణ్ ప్రభాకర్ సుప్రీంకోర్టు న్యాయవాది గుడి సేవ నరసింహారావు హైకోర్టు న్యాయవాది జి.శ్రీనివాస్ జిల్లా కోర్ట్ న్యాయవాది గుడిసేవ శ్రీనివాస్ కమలాపురం సర్పంచి గుడి సేవ రమేష్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ గంగా పార్వతి సమేత నాగేంద్ర స్వామి గుడి సేవ బ్రహ్మయ్య చెన్నూరు పిఏసిఎస్ సిఈఓ గ్రామస్తులు భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## వైసీపీ విజయం సాధించాలి

**● కౌటిల్య శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రగా**



**కాకినాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగర వేసి అలాగే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్ కాకినాడ ఎంపీగా విజయకేతనం ఎగరవేయాలని కౌటిల్య శెట్టి బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు చింతాకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,అన్నవరం సత్యనారాయణ స్వామి గుడికి పాద యాత్ర చేపట్టారు.ముందుగా సాంబమూర్తి నగర్ లో వేం చేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయము నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నవరం కొండపై వేంచేసిన రమా వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి పాదాల వద్ద వరకు పాద యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు చింతాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడి పించడమే, కాకుండా పేదల పక్షాన ఉండి అనేక సంక్షేమ పథకాలతో అహర్నిశలు ప్రజా సేవకే అంకితమైన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఈనెల 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపులో అత్యధిక మెజారిటీతో విజయం సాధించి మరొక ఐదు ఏళ్ళ ముఖ్యమంత్రిగా కొనసాగాలని,ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ వర్గాల పక్షాన ముందుండి పోరాడి ప్రతి విషయంలోనూ సహాయ , సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి 3వసారి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని,ఆ సత్య దేవుని పాదాల చెంతకు పాదయాత్రగా చేపట్టామని కౌటిల్య శెట్టి బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు చింతాకులు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కాకరపల్లి చంద్రశేఖర్,సెక్రెటరీ కడియాల సూర్య నారాయణ,వైస్ ప్రెసిడెంట్ మోహన్ కృష్ణ, నెంబర్లు కుడిపూడి భద్రం,బంధాల నూకరాజు,గుత్తుల మోహన్ కృష్ణ, గుత్తుల రాధాకృష్ణ,కడియాల సూర్యనారాయణ,దమ్ము అప్పారావు,పాష్యాల శ్రీను,కాదా రాధా కృష్ణ, అనసూయ సతీష్ ,గుత్తుల అపర్ణ దుర్గ,మేడిశెట్టి వెంకట రమణ, బాల వెంకట కృష్ణారావు,అనసూరి శ్రీనివాస్,కాల వీరభద్రరావు,పిల్లి శివప్రసాద్,కమిటీ సభ్యులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఎవరు హెచ్చుకు పోయిన పార్టీకి గ్రామానికి ఒరిగిందేమీ లేదు?



**విస్సన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** గ్రామ గ్రామాన బెట్టింగ్ రాయుళ్లు ఒకటి రెండు మూడు నాలుగు ఐదు రేట్లు హెచ్చు ఇస్తాం అని పందెంలు కాస్తున్నట్లు పుకారులు షికారులు చేస్తున్నాయి. వాస్తవానికి లక్షకి ఐదు లక్షలు హెచ్చు పందెం జరిగినా ఒకరు గెలిసి ఒకరు ఓడిపోయి రోడ్డున పడటం జరుగుతుంది. దీనివలన ఒక కుటుంబం లాభం పొందటం మరి ఒక కుటుంబం మానసిక ఒత్తిడికి గురై నష్టపోయే పరిస్థితి ఉంది. ఒక రాజకీయ పార్టీ తరపున గెలిచిన వ్యక్తి ఆర్థికంగా ఎదుగుతాడేమో గాని ఆ రాజకీయ పార్టీకి గాని ఆయన పుట్టిన గ్రామానికి గాని ఎలాంటి అభివృద్ధి ఉండదు. జన్మభూమి మీద ప్రేమ ఉన్నవాడు మన ఊరికి స్మశాన వాటిక లేదు నేను గెలిస్తే నేను కర్మల భవనం నిర్మిస్తా నీవు గెలిస్తే నీవు నిర్మిస్తావా అనే చాలెంజ్ చేసే నాయకుడు లేడు. ఊరి అభివృద్ధి కొరకు పాటుపడే వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేసే ఊసే లేదు. నాయకుడనే వాడు ఎన్నికల ముందు ఒక పోల్ మేనేజ్మెంట్ ఒకటి తెలిస్తేనే నాయకుడు కాలేడు. గొడవ జరిగితే కేసుల నుండి బయట పడేందుకు వేలాది రూపాయలు ఖర్చు పెట్టించేవాడు నాయకుడు కాదు అసలు గొడవ జరగకుండా తమ వర్గాన్ని కట్టడి చేసేవాడే నాయకుడిగా ప్రతి కుటుంబానికి గుర్తుండిపోతాడు. లక్షల రూపాయలు బెట్టింగులు కట్టి నాశనం అయ్యే కన్నా గ్రామాభివృద్ధికి ఉపయోగపడే ఒక పని చేసేందుకు బెట్టు కడితే వారు చరిత్రలో చిరస్థాయిగా సువర్ణ అక్షరాలతో వారి పేరును లిఖించబడుతుంది అన్న విషయం వారు గుర్తించాలి. రాజకీయ నాయకులు లక్షలాది రూపాయల ఖర్చుపెట్టి ప్రచారం చేస్తూ ఎన్నో ఎన్నికలను తమ కను సన్నలలో విజయవంతంగా చేయడం జరుగుతోంది. మండలానికి ఒక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఏ రాజకీయ పార్టీకి కూడా లేదు. విలేకరుల సమావేశం ముందు మీడియా సోదరులకు ఎంతో ఆప్యాయంగా ప్రేమాభిమానాలతో గౌరవం విచ్చే ఈ నాయకులు సమావేశమైన తర్వాత వారు అందించే వార్తల కొరకు ఎదురు చూస్తారు తప్ప మండలానికి ఒక ప్రెస్ క్లబ్ నిర్మించాలి అన్న ఆలోచన ఏ ఒక్క రాజకీయ పార్టీకి కూడా లేదు. కొందరు నాయకులు పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలకు వారి కుటుంబానికి భరోసా ఇస్తూ ఆర్థిక చేయూతతో పాటు బీమా సౌకర్యం కూడా కల్పిస్తూ ఉంటే దేశంలో కొన్ని చోట్ల శభాష్ రా తమ్ముడు బాగా కొట్టావు వాణ్ణి అని ప్రోత్సహిస్తూ కార్యకర్తల జీవితాలను నాశనం చేసేవారు కూడా కొన్ని రాష్ట్రాలలో ఉండటం దానివలన వారు సంఘ విద్రోహ శక్తులుగా తయారవడం రౌడీ షీటర్లు గా నమోదయి వారి భార్యా పిల్లలు నిలువ నీడలేని అభాగ్యులుగా రోడ్లెక్కే పరిస్థితి రావటం వంటివి దేశంలో ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. మన%శీ% మన కుటుంబం మన పిల్లలు సంతోషంగా ఉండాలని కోరుకునే భర్త ఉంటేనే వారి పిల్లలు ప్రయోజకులవుతారు లేకుంటే రాబోయే తరానికి వారి సంతానం కూడా అదే బాటలో నడుస్తోంది. రాజకీయ నాయకుడిగా ఎదగాలని తొక్కుకుంటూ పోవాలి అనే ఆలోచన కలిగిన నాయకులు మారకపోతే కార్యకర్తల జీవితాలు వారి కుటుంబాలు రాబోయే తరాలకు అడ్రస్ లేని పోస్ట్ కార్డుగా మారుతారు అనేది నగ్న సత్యం అని దుర్ఘటన జరిగినప్పుడు పరిసర ప్రాంత వాసులు అనుకోవటం వింటూనే ఉంటాం.

## ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం



**కాకినాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మిం చాలని బాల భవన్ పర్యవేక్షకులు ఎ.శారద అన్నారు.ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం నాడు బాల భవన్ నందు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో బాల భవన్ వేసవి శిక్షణా శిబిరంలో 92 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల భవన్ పర్యవేక్షకులు ఎ.శారద మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పర్యావరణం పట్ల స్పృహ కలిగి ఉండాలన్నారు.ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 1నుంచి 10వ తేదీ వరకు విద్యార్థులకు ప్రజలకు పర్యావరణం పై అవగాహన కలిగించటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమలో బాల భవన్ సిబ్బంది వి.ఎస్.ఆర్.సి రామచంద్ర మూర్తి, వి.హెచ్. ఎస్ శ్రీనివాస్,ఎమ్.వి.ఎస్.ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## పోస్టు మాష్టారు వివిఎస్ఎన్.మూర్తికి ఘన సన్మానం



**కాకినాడ,జూన్ 1 (వార్తాప్రభ) :**వివిధ హోదాలలో 40ఏళ్ళు సేవలందించి నేడు హెచ్ ఎస్ జి 11 పోస్టు మాష్టారుగా, యూనియన్లలో వివిధ హోదాలో పనిచేసి పోస్టల్ ఎంప్లాయిస్,బిల్డింగ్ సొసైటీలో సేవలు చేసి నేడు పదవీ విరమణ చేసిన మా కామ్రేడ్ ఆర్ వి.వి. ఎస్.ఎన్ మూర్తి ఆల్ ఇండియా పోస్టల్, ఆర్.ఏమ్.ఏస్ పెన్షనర్స్ అసోసియేషన్ తరపున. వైఎస్ ప్రెసిడెంట్. జి.వి.లక్ష్మి నారాయణ. డివిజనల్ కార్యదర్శి.తురగా సూర్యారావు దుశ్శాలువా వేసి దైవత సంబంధమైన బుక్స్ ప్రజెంట్ చేసి అసోసియేషన్ లోకి ఆహ్వానం పలికి నారు.ఈనాటి సభకు హెడ్ పోస్టు మాస్టర్ టి.అమ్మిరాజు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిలుగా ఏస్పీవోస్ సిహెచ్.శ్రీనివాస్, అవసరాల శ్రీనివాసరావు పాల్గొని అభినందనలు తెలిపారు. మొత్తం కార్యక్రమం కామ్రేడ్ సాగర్ యూనియన్ నాయకులు నాయకత్వం వహించారు.ఎన్.ఎఫ్.పి.గ్రూప్ సి పి4 కార్యదర్శి కె.శ్రీనివాసరావు యూనియన్స్ తరపున దుశ్శాలువ వేసి మెమెంటోతో సత్కరించి వారి సేవలు కొనియాడారు.ఆల్ సెంట్రల్ గవర్నమెంట్ రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎస్.వి.ఎస్.ఎన్ సాయిరాం. ఎస్సీ.ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు. వి వి వి. సత్యనారాయణ, వి.రామప్రసాద్ యూనియన్ నాయకులు పోస్టల్ సిబ్బంది జి.డి.ఎస్.నాయకులు. ఎన్.సూర్యనారాయణ. నాయకులు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ




**హనుమాన్ జంక్షన్,జూన్ 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించు కొని హనుమాన్ జంక్షన్ బస్టాండ్ ఎదురుగా గల సత్యనారాయణ స్వీట్స్ & హోం ఫుడ్స్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు సామాజిక వేత్త డా యన మదల రమేష్ ప్రారంభించారు యనమదల రమేష్ మిత్ర బృందం ఆధ్వర్యంలో భక్తులకు 500 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దష్ట్యా గత నెల రోజుల నుండి చలివేంద్రం ద్వారా పాదచారులకు చల్లని మంచినీరు అందిస్తున్నామని ఎండలు తగ్గేవరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి పుల్లయ్య చౌదరి, కటకం నాగేశ్వరావు, రాపర్ల శ్యామ్, బొమ్మి రామచంద్రరావు, గారపాటి శ్రీధర్, యనమదల సురేష్, షేక్ ఖాలీలుల్లా, దోనవల్లి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకున్న యార్లగడ్డ

**● హనుమాన్ జంక్షన్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు**





**హనుమాన్ జంక్షన్, జూన్ 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ లోని ప్రఖ్యాత శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వేద పండితులచే హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈరోజు ఉదయం గన్నవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఈ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అభయాంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వేడుకలలో వేద పండితులు అభయాంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని యార్లగడ్డ వెంకట్రావుకు అందజేసి రాబోయే ఎన్నికలలో ఘన విజయం సాధించాలి అని ఆశీస్సులు అందజేశారు. ఈ వేడుకలలో యార్లగడ్డతోపాటు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు,గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు,రాష్ట్ర టిడిపి నాయకులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, గుండపనేని ఉమా వరప్రసాద్,వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, జిల్లా తెలుగు రైతు నాయకులు మొవ్వ వెంకటేశ్వరరావు, మండల టిడిపి నాయకులు అట్లూరి శ్రీనివాస్ ,గార్లపాటి రాజేశ్వరరావు,చలసాని శ్రీనివాసరావు, కలపాల రాధాకృష్ణ, మందాడి రవీంద్ర, గండి వెంకట రాంబాబు, కొమ్మారెడ్డి రాజేష్,వరిగంటి కిషోర్, యార్లగడ్డ సత్యనారాయణ,బొర్రపురెడ్డి శ్రీనివాసరావు,కొండేటి నాగరాజు,హనుమాన్ దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నేరుసు నాగభూషణం తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**కంకిపాడు,జూన్ 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల్లోని ఆంజనేయస్వామి దేవాలయాలను కొబ్బరి, అరటి మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. ఆంజనేయస్వామి విగ్రహాని వివిధ రకాల మాలలతో పూలమాలలతో అలంకరించారు. కోలవెన్ను గ్రామంలో వేంచేసియున్న శ్రీ సువర్చల సమీప పంచముఖ వీరాంజనేయ స్వామి హనుమాన్ జయంతి పురస్కరించుకొని. సువర్చలాదేవి పంచముఖ ఆంజనేయ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దంపతులు చేత భక్తిశ్రద్ధలతో పురోహితులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని చలివేంద్రపాలెం గ్రామంలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి మహోత్సవం వలన గురుస్వామి స్వర్ణ కంకణ గ్రహీత కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అనంతరం ఆకు పూజ, హనుమాన్ చాలీసా పారాయణం, మహిళ భక్తి బృందం వారి చేత భక్తి గీతాలు ఆలాపన చేశారు. వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ జయంతి పరిష్కరించుకొని విజయవాడకు చెందిన విజయ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, చెత్త ను వాహనాలలోనే వేద్దాం



**శేరిలింగంపల్లి,జూన్ 1 (వార్తాప్రభ):** రాష్ట్ర అవతరణ దినోత్సవ%శీ% సందర్బంగా మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందామని కోరురుతూ చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త గ్రామం లో శానిటేషన్ సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మొక్కలు నాటారు.పలు ప్రాంతాల్లో తిరుగుతూ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని, చెత్తను వాహనాల్లోనే వేసి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. నగరాన్ని,మన చుట్టు ఉన్న ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుందామని కోరారు.ఈ కార్యక్రమం లో శానిటేషన్ ఇంచార్జి కనకయ్య,మహేష్, గ్రామస్తులు గుండె గణేష్ ముదిరాజ్,మల్లేష్,శివరాజ్, శ్రీను,శంకరయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామికి ఏం.ఎల్. ఏ.గాంధీ కుటుంబంచే స్వర్ణ కిరీటం బహుకరణ



**శేరిలింగంపల్లి,జూన్ 1 (వార్తాప్రభ):**చందా నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి స్వర్ణ కిరీటం ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మరియు వారి సతీమణి శ్రీమతి శ్యామల దేవి, కుమారుడు పృథ్వి గాంధీ బహుకరించారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి స్వర్ణ కిరీటం ను మా కుటుంబ సభ్యుల మధ్య బహుకరించడం చాలా సంతోషంగా ఉంది అని,స్వామి వారి దయ తో అందరూ సుఖ సంతోషాలతో ఉండలని కోరుకున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్,సందీప్ రెడ్డి,నరేందర్ బల్లా,యశవంత్,వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు సుభాష్, రాంగోపాల్, సుబ్బారాయుడు, అశోక్,కుమార్,గుప్తా,నాగేశ్వరరావు,శ్రీకాంత్ భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## "ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు."



**అడ్డగూడూర్ : జూన్ 1 (వార్త ప్రభ)** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి , బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచందర్రావు , పాశం సత్యనారాయణ , చిత్తలూరి సోమన్న, గూడెపు పాండు , లింగాల నర్సిరెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు కప్పల రాజేష్ గౌడ్ , షకీల్ పాషా , టౌన్ అధ్యక్షులు పూల పెల్లి సోమిరెడ్డి , పాక సింహాద్రి , మారిశెట్టి మల్లేష్ , పరుశురాములు , కృష్ణ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిల చదువు అవనికే అందం-కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి, జూన్ 1 (వార్తాప్రభ):**బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ప్రాంతానికి చెందిన ఎస్ మురళీకృష్ణ కుమార్తె ఛార్మిక షంషీగూడ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. ఈ మేరకు శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాకాన్ని అందించి అభినందించారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అమ్మాయిల చదువు అవనికే అందం అన్నారు. అమ్మాయిల చదవు శాతాన్ని పెంచడం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ బేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేద కుటుంబానికి చెందిన చార్మిక అరకొర వసతులతోనే ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిట్ సాధించడం తల్లిదండ్రులకు గర్వకారణం అన్నారు. పిల్లలందరూ చెడు అలవాట్లకు పడకుండా చదువులలో రాణించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. అలాగే భవిష్యత్ లో కూడా డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాపర్ గా నిలిచే విద్యార్థులందరికీ ప్రోత్సాకాలను అందిస్తామన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అవగాహన సదస్సు



**కుత్బుల్లాపూర్ జూన్ 01(వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం కౌంటింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత



మహేందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మైనంపల్లి హన్మంత్ రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు లక్ష్మీకాంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వెంకట్ యాదవ్, కౌంటింగ్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ జూన్ 01(వార్తాప్రభ) :** హనుమాన్ జయంతి సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ వెస్ట్, జైరాం నగర్ లలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి



బీజేపీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి విచ్చేసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం లో నర్సింహా రెడ్డి, సతీష్ చక్రవర్తి, కృష్ణవేణి,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, శ్రీను ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి,మహేష్ గౌడ్, బాబీ నీలా,వర్మ, శ్రవణ్,శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై తుపాకీ యుద్ధం!!

■ "ఫేక్ సీడర్స్", "సెల్లర్స్"ని ఏరి వేస్తున్న సీపీ ■ ఇద్దరు అరెస్టు, 15 లక్షల విలువైన నకిలీ విత్తనాలు స్వాధీనం■ రైతులు జాగ్రత్తగా, ఆలోచనతో సరియైన విత్తనాలు కొనాలి

■ ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**నకిలీ విత్తనాలపై తుపాకీ యుద్ధం రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రాంతాలలో నిరంతరం కొనసాగుతున్నది. ఇందుకు నిదర్శనంగా తాజాగా మంచిర్యాల పరిధిలోని నెన్నల్ మండలం బొప్పారం గ్రామంలో కర్మకొండ చంద్రశేఖర్ తన ఇంటి ఆవరణలో



నిషేధిత బీటి3 పత్తి విత్తనాలు అక్రమంగా నిల్వ చేసి అమాయక రైతులకు మాయమాటలు చెప్పి అమ్ముతున్నాడు అనే సమాచారముతో సీపీ టాస్క్ ఇన్స్పెక్టర్ సంజయ్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా 15 లక్షల రూపాయల విలువైన ఐదు క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేసినట్లు వివరాలను శనివారం సాయంత్రం పోలీస్ కమిషనరేటులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..... చంద్రశేఖర్, సూరం దిలీప్, కల్లూరి వెంకటేష్ అనే ముగ్గురు నకిలీ విత్తనాలను కర్ణాటక నుంచి కొనుగోలు చేసి తెలంగాణ ప్రాంతంలో అమాయక రైతులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటూ నేరం చేస్తూ పట్టుబడ్డారని అన్నారు. రైతులు జాగ్రత్తగా, ఆలోచనతో సరియైన విత్తనాలు కొనాలి అని సూచించారు. పట్టుకున్న టాస్క్ ఫోర్స్ సిబ్బందిని సిపి ఈ సందర్భంగా అభినందించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు-.మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 1 (వార్తాప్రభ)**రాష్ట్ర ప్రజలందరికి కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హనుమాన్ జయంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ ఆ హనుమంతుడి అనుగ్రహం లభించాలని ప్రేమ కుమార్ కోరారు. మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ లోని శివ సాయి అభయ్యాంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీ సతీష్, యాదగిరి ఆహ్వానం మేరకు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమములో ప్రేమ కుమార్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆలయ అధికారులు ప్రేమ కుమార్‌ను శాలువాతో సన్మానించారు.



## గుర్తుతెలియని వ్యక్తి అనుమానస్పద మృతి

**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని తార పేటలో శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేశారు. మృతదేహానన్ని పోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మార్చురీలో భద్రపరిచారు.మృతిని వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. సుమారు 25 ,30 సంవత్సరాల వయసున్న ఈ వ్యక్తి కి గుర్తించిన వారు వన్ టౌన్ సి ఐ ని సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. సి ఐ సెల్ 9440627076 కి గానీఎస్ ఐ సెల్ 9440627054 కి గాని సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## లలితా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం



**కుత్బుల్లాపూర్ జూన్ 01 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో శనివారం లలితా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మినిస్టర్ ఆఫ్ హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ సైన్స్ అండ్ టెక్నాలజీ దామోదర్ రాజనర్సింహ, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో రోగులకు సేవలు అందించాలని హాస్పిటల్ వారికి తెలియజేశారు. వారి చేతుల మీదుగా హాస్పిటల్ ని ప్రారంభించినందుకు హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం



**జవహర్ నగర్,జూన్,01:(వార్తా ప్రభ)**గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దమ్మాయిగూడ మినీ డంపింగ్ యార్డ్ ఆదర్శనగర్, నిర్మాణన్యాషమైన చెట్ల పొదల్లో గుర్తు తెలియని సుమారు 35 సం,ల వయసుగల మహిళ మృతదేహం లభ్యం. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.మృతురాలిది హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న జవహర్ నగర్ పోలీసులు.

## శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కే.యం.ప్రతాప్



**కుత్బుల్లాపూర్ జూన్ 01 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ భక్తమండలి వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జయంతి ఉత్సవాలకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలను తెలియచేశారు, శ్రీ ఆంజనేయ స్వామి ప్రజలందరికీ శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానన్నారు.కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మ మార్గంలో నడిచే దీక్షాపరులకు అండగా నిలుస్తాం!!

■ రోజురోజుకు పెరుగుతున్న వేసవి దృష్ట్యా జాగ్రత్తలు అవసరం ■ కందుల సంధ్యారాణి, బిజెపి నాయకురాలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** ధర్మ మార్గంలో నడిచే దీక్షాపరులకు అండగా నిలుస్తాం అని అన్నారు రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు శనివారం వివిధ హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు సంధ్యారాణి. అనంతరం భక్తులకు మజ్జిగ పంపిణీ చేసి మాట్లాడారు. రోజురోజుకు పెరుగుతున్న వేసవి దృష్ట్యా హనుమాన్ మాల దీక్షాపరులు పలు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం అని తెలిపారు. శ్రీరాముని నమ్మిన బంటుగా హనుమాన్ చిరస్థాయిలో నిలిచిపోతారని సంతోషం వ్యక్తం చేశారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న గొట్టిముక్కల



**కూకట్ పల్లి జూన్ 1 (వార్తాప్రభ):**హనుమాన్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, 115 బాలాజీనగర్ డివిజన్ లోని శ్రీ సంజీవని హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేపూజలు నిర్వహించిన బండి రమేష్,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,అనంతరం అన్నప్రసాద కార్యాక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మరియు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,గూడెపు కొండల్ రావు, శేరి సతీష్ రెడ్డి, గూడెపు నాగరాజు, కృష్ణ రాజపుట్, శివ చౌదరి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు



**శేరిలింగంపల్లి,జూన్ 1 (వార్తాప్రభ)**:తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవంలో భాగంగా గన్ పార్క్ వద్ద శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ మరియు తదితర కార్పొరేటర్ లతో,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులతో కలిసి అమర వీరుల స్థూపానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నివాళి అర్పించారు.

# ఎడిటోరియల్

## అటు జగన్ ఇటు బాబు..కౌంటింగ్ స్ట్రాటజీ!

దాదాపుగా రెండు వారాల సుదీర్ఘమైన విదేశీయానం ముగించి ముఖ్యమంత్రి జగన్ ఏపీకి వస్తున్నారు. ఆయన భారత కాల మానం ప్రకారం శుక్రవారం రాత్రి లండన్ లో బయలుదేరి శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు అని తెలుస్తోంది.ఆ వెంటనే ఆయన తాడేపల్లిలోని తన నివాసానికి వెళ్తారు. ఇక జగన్ వచ్చిన వెంటనే పార్టీ వారితో వరస భేటీలు జరపబోతున్నారు అని తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం ఆయన పార్టీ ముఖ్యులతో ఏపీలో తాజా రాజకీయ పరిణామాలు పోస్టల్ బ్యాలెట్ వివాదంతో పాటు కౌటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నీ కూడా నేతలతో మీటింగ్ సందర్భంగా చర్చిస్తారు అని అంటున్నారు.అదే విధంగా ఇప్పటికే తన వద్దకు చేరిన ఎగ్జిట్ పోల్ సర్వేల అంచనాలను కూడా ఆయన పార్టీ పెద్దలతో పంచుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా ఆయన రానున్న మూడు రోజులు పార్టీ శ్రేణులను అలెర్ట్ చేయడంతో పాటు కౌంటింగ్ వేళ ఎలా వ్యవహరించాలి ఏమి చేయాలన్న దాని మీద దిశా నిర్దేశం చేస్తారు అని అంటున్నారు.ఇక చంద్రబాబు విషయానికి వస్తే ఆయన కూడా శనివారమే ఏపీకి వస్తున్నారు. ఆయన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు అని తెలుస్తోంది. జూన్ 1వ తేదీన కౌంటింగ్ విషయంలో శిక్షణా తరగతులను కూడా టీడీపీ నిర్వహిస్తోంది. అంతే కాదు పలువురు సీనియర్ నేతలంతో చంద్రబాబు కౌంటింగ్ స్ట్రాటజీ గురించి చర్చిస్తారు అని అంటున్నారు. ఇక కూటమి నేతలతో కూడా ఆయన సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.అదే విధంగా ఏపీలో రచ్చ రేపుతున్న పోస్టల్ బ్యాలెట్ విషయంలో కూడా చంద్రబాబు నేతలతో సమాలోచనలు చేస్తారు అని తెలుస్తోంది. ఇక కచ్చితంగా గెలుస్తామని టీడీపీ కూటమి భావిస్తోంది. బాబు దగ్గర కూడా పక్కాగా లెక్కలు ఉన్నాయని అంటున్నారు.దాంతో ఈసారి కౌంటింగ్ లో అన్ని రకాలైన జాగ్రత్తలు తీసుకోవాలని బాబు నేతలకు గట్టిగా ఒకటికి పదిసార్లుగా చెప్పనున్నరు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏపీలో జగన్ చంద్రబాబు లేక పదిహేను రోజులు దాటింది. ఇపుడు ఇద్దరు నేతలూ ఒకేసారి ఏపీకి వస్తున్నారు. ఇద్దరూ సీరియస్ గా తమ పార్టీ నేతలతో మీటింగ్స్ పెడుతున్నారు. దాంతో కౌంటింగ్ కి ముందు మరోసారి రాజకీయ వేడి ఏపీలో రగులుకోనుంది అని అంటున్నారు.

## ప్రపంచ రికార్డును సాధించిన ఐదేళ్ల చిన్నారి

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు

### -బొప్పిడి సంయుక్త




**జవహర్ నగర్,జూన్,06:(వార్తా ప్రభ)**ఐదేళ్ల చిన్నారి ప్రపంచ రికార్డు బుక్ చోటు సంపాదించుకుంది. మల్కాజ్ గిరి కి చెందిన బొప్పిడి భవాని, శరత్ చంద్ర దంపతుల కుమార్తె బోప్పిడి సంయుక్త 6 నిమిషాల్లో గరిష్ట హులా హూప్ స్పిన్ ప్రదర్శించి ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 5 సంవత్సరాల 2 రోజుల వయస్సు ఉన్నా సంయుక్త 6 నిమిషాలలో తన నడుముపై 728 హులా హూప్ స్పిన్‌లను ప్రదర్శించింది. ప్రపంచవ్యాప్త రికార్డ్స్ బుక్‌లో ప్రపంచ రికార్డును నెలకొల్పింది.

## శ్రీ అమ్మన్నతల్లి అమ్మవారిని దర్శించుకున్న కామినేని



**ముదినేపల్లి జూన్ 1 (వార్తా ప్రభ)** మండలంలోని వడాలి గ్రామంలో వేంచేసియున్న పరసా వారి ఇలవేల్పు శ్రీ అమ్మన్నతల్లి అమ్మవారిని కైకలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ శనివారం దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రథమంగా ఆలయ కమిటీ చైర్మన్ పరసా ఏడుకొండలు, కమిటీ సభ్యులు కామినేని కి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై శ్రీ అమ్మన్నతల్లి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. ఆలయానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఆయన వెంట బొర్రా చలమయ్య, వీరమల్లు నరసింహారావు, కొడాలి వినోద్, వీరంకి వెంకయ్య, బొర్రా శేషు, పరసా విశ్వేశ్వరరావు,కమిటీ సభ్యులు అనిరుద్రుడు, గంగాధర్ రావు, నాని, లక్ష్మీకిషోర్, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఒకరికి గాయాలు.. పరిస్థితి విషమం..!



**ఉరవకొండ జూన్ 1 (వార్తా ప్రభ)** వజ్రకరూర్ మండలం ధర్మపురి గ్రామ సమీపంలో శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. వేల్పుమడుగు నుండి పామిడి మండలం రామగిరి గ్రామానికి వెళ్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో పైన కూర్చున్న పుల్లన్న అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుండి అనంతపురం తీసుకెళ్లారు.

## హనుమజ్జయంతి సందర్భంగా చంద్రబాబు, కేశినేని చిన్ని, సుజనా చౌదరి ల విజయాన్ని కాంక్షిస్తూ పేరాబత్తుల రమణ పూజలు



**విజయవాడ పశ్చిమ జూన్ 1 : (వార్తా ప్రభ (ప్రతినిధి)** హనుమత్ జయంతి సందర్భంగా తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని , విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి వై సుజనా చౌదరి ల విజయాన్ని కాంక్షిస్తూ 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ - రాజేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం 48 వ డివిజన్ రాయపరాజు వీధిలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం లో వారు పూజలు నిర్వహించారు. శ్రీ దాసాంజనేయ స్వామి వారికి ఇష్టమైన తమలపాకుల అర్చన చేయించారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న, నాగుల్ మీరాల సారధ్యంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. జూన్ 4వ తేదీ నాటి ఎన్నికల కౌంటింగ్ లో తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబు అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని కోరడం జరిగిందన్నారు. అలానే విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యేగా సుజనా చౌదరి ఘనవిజయం సాధించాలని వారి పేరిట గోత్రనామాలతో అర్చన చేయించినట్లు చెప్పారు. చంద్రబాబు గెలిచి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేరాబత్తుల రమణ అన్నారు. అలాగే సుజనా చౌదరికి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు శ్యామ్ రాజ్, తమ్మిన దుర్గారావు, గుండపు మహేష్, గుండాల నాని, తెలుగుదేశం నాయకులు మద్దినేని చెంచయ్య, ఉప్పాడి రాము, బెవర జోగేష్, బోయళ్ల కృష్ణ, నెర్జీ పోలయ్య, నెర్జీ రామారావు ,అడ్డూరి శంకర్, పిల్లా సాయి, పొన్నాడ రాము, ఎస్.కె నూర్మి ,చొక్కర అప్పారావు, ఎస్ కే కాజా, ఎస్కే సుభాని, ఎస్కే నాగూర్, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, ఈది పార్వతి, వీర్ల రమణమ్మ ,లింగం వాణి, బొంత సీత ,ఉమారాణి, ఇలిపిళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## తరగతి ముఖ్యం కాదు స్నేహం ముఖ్యం

■ ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు



**విస్సన్నపేట జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంతో ప్రింటింగ్ అండ్ డిజిపి గా పదవీ విరమణ చేసిన ఏ బి వెంకటేశ్వరరావుకు ఆత్మీయ సంబంధం ఉందని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) మీడియా సమావేశంలో అన్నారు. నూజివీడు హై స్కూల్ నందు ఆయన 8 ,9 తరగతులు చదివిన సమయంలో విస్సన్నపేట గ్రామానికి చెందిన కౌటూరి రామకృష్ణ సహ విద్యార్థిగా వారిద్దరి మధ్య స్నేహం బలంగా పురుడు పోసుకుందన్నారు.ఆ స్నేహమే నేడు ఆయన పదవీ విరమణ కార్యక్రమ వేదికకు హాజరయ్యే విధంగా చేసిందని చెప్పారు. స్నేహబంధం అనేది మరువలేనిది మరపురానిది మధురమైనది మహోన్నతమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాప్లిక ఫోటోగ్రఫీ కు ప్రతిష్టాత్మక ఏపీసీఈఐ అవార్డు

■ రాష్ట్రంలో ఉత్తమ ఫోటోగ్రఫీ కేటగిరిలో అవార్డు



**ఇబ్రహీంపట్నం జూన్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఆంధ్రప్రదేశ్ లో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ అవార్డును స్వాప్లిక ఫోటోగ్రఫీ అధినేత సోను గెలుచుకున్నారు. ప్రతి సంవత్సరం సంస్థ ఫోటోగ్రఫీ, ఈవెంట్ మేనేజ్మెంట్,డాన్స్, కల్చర్ యాక్టివిటీస్ లాంటి వివిధ కేటగిరీలో అవార్డులను అందిస్తుంది. 2024 సంవత్సరానికి గాను ఫోటోగ్రఫీ విభాగంలో పలువురు పోటీ పడగా స్వాప్లిక ఫోటోగ్రఫీ అధినేత సోను ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకున్నాను. విజయవాడ నోవాటెల్ హోటల్లో జరిగిన అవార్డ్ మహోత్సవంలో అవార్డు ప్రధానం చేశారు.అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ ఫౌండర్ ప్రెసిడెంట్ జయశంకర్, ఈమా సౌత్ వైస్ ప్రెసిడెంట్ మరియు రెడ్ చారిటీస్ ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డివి వినోద్ గోపాల్, ఈమా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు చాట్ ప్రో ఈవెంట్స్ అండ్ మేనేజ్మెంట్ లిమిటెడ్ డైరెక్టర్ సాగర్ పింగాలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు సోను.స్వాప్లిక ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలు ఫోటోగ్రఫీ చేయడమే కాకుండా, పలు సందర్భాలలో ప్రజలకు సందేశాత్మక, ఉపయోగకరమైన ఫోటోగ్రఫీ అందించడంలో ప్రత్యేకత చాటుకున్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రవిశంకర్, వైస్ ప్రెసిడెంట్ గుప్తా, కోశాధికారి మహేష్ కుమార్, సభ్యులు హసీనా, రవ్వ హరిష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.అవార్డు అందుకున్న స్వాప్లిక అధినేత సోను ను పలువురు ప్రముఖులు స్థానిక ప్రజలు అభినందించారు.

## విశ్రాంత డి.జి. ఎ.బి.వెంకటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలోని సత్యనారాయణపురంలో ఉన్న ప్రింటింగ్ %డ% స్టేషనరీ కమీషనర్ కార్యాలయములో ప్రింటింగ్ మరియు స్టేషనరీ డి.జి.గా పదవీ బాధ్యతలు చేపట్టి, అనంతరం పదవీ విరమణ చేసిన సీనియర్ ఐ.పి.ఎస్. అధికారి ఎ.బి.వెంకటేశ్వరరావును శనివారం సాయంత్రం విజయవాడ ఆర్టిసి కాలనీలోని ఆయన స్వగృహంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు కలిసి దుశ్శాలువతో సత్కరించి, పూలబొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నీతి, నిజాయితీకి మారుపేరైన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం, మల్లవల్లిగ్రామానికి చెందిన ఎ.బి. వెంకటేశ్వరరావు సర్వీసులో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని చివరగా సుధీర్ఘ న్యాయపోరాటం అనంతరం డైరెక్టర్ జనరల్ గా పదవీ విరమణ చేయటం మాకెంతో ఆనందదాయకం అన్నారు. ఆయన శేష జీవితం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ఆనందమయంగా సాగాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మినారాయణ,బాపులపాడు మండల ప్రముఖులు గుండపనేని ఉమావరప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, ఆలూరి సురేష్, కసుకుర్తి అర్జునరావు, ఆలపాటి రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండండి

**ఉరవకొండ జూన్ 1 (వార్తా ప్రభ)** అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఉరవకొండ పరిధిలోని పోలీసులకు ఎన్నికల కౌంటింగ్ రోజున తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి గుంతకల్లు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి వివరించారు. ఉరవకొండ నియోజకవర్గంలో అమలవుతోన్న 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురి కంటే ఎక్కువ గుమిగూడటం నిషేధం, చట్టవిరుద్ధం అని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ రోజున ఏ చిన్న గొడవలకు దిగిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## భవానిపురం విశ్వహిందూ పరిషత్ సభ్యులు కొల్లిపర శ్రీరాం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ (ప్రతినిధి)** అయోధ్య రాముని భక్తుడు హనుమంతుని జయంతి వేడుకలు విశ్వహిందూ పరిషత్ సభ్యులు కొల్లిపర శ్రీరామ్ ఆధ్వర్యంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. భవానిపురం రైతు బజార్ రోడ్డు కొల్లిపర వారి వీధి లో కొల్లిపర శ్రీరామ్ ఉదయం నుంచి అనేక దేవాలయాల్లో పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం వందలాది మంది కి మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అవధులు లేని భక్తి పరవశంతో నమ్మకమైన భక్తితో రామ భక్తుడిగా గుర్తింపు కలిగిన హనుమంతుని జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా నేడు భక్తిశ్రద్ధలతో పూజిస్తే తప్పకుండా ఆ భగవంతుడు అనుగ్రహం కలుగుతుందని సంకల్పంతో కొల్లిపర శ్రీరామ్ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం భవానీ ఖండ విశ్వహిందూ పరిషత్ సభ్యులు ముదిగొండ శివ మాట్లాడుతూ హనుమంతుని మార్గదర్శకంగా తీసుకొని నేడు ప్రతి యువత దేశం కోసం ముందుకు రావాలని ధర్మం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు బి.ఆర్.టి.ఎస్ రోడ్డు నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీలో ప్రతి యువత పాల్గొని తమ దేశభక్తిని చాటిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భవానీఖండ సభ్యులు క్రాంతి నాయర్, శివాజీ ముదిరాజ్,కేసన రమేష్, బోరుగొర్ల వెంకట్రావు, నాగిరెడ్డి మరి కొంతమంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు





**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శనివారందేవస్థానంలో నిర్వహించబడుచున్న హనుమాన్ జయంతి కార్యక్రమములలో భాగముగా ఇంద్రకీలాద్రిపై క్షేత్ర పాలకుడిగా ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి ఉత్సవములు వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ వేదపండితులు మరియు అర్చక సిబ్బందిచే అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం పూర్ణాహుతి సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి వారి వద్ద శనివారం - ఉదయం .08 గం. ల నుండి మూలమంత్ర జపము, మూలమంత్ర హవనము, మాన్యుసూక్త పారాయణ, సుందరాకాండ పారాయణ నిర్వహించారు. - ఉదయం.09 గం. లకు "పూర్ణాహుతి" నిర్వహించడం జరిగినది. అలాగే దేవస్థానంకు అనుభందముగా గా ఉన్న దత్తత దేవాలయాములందు కూడా హనుమాన్ జయంతి ఉత్సవములు, పూజా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది.

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హనుమజ్జయంతిసందర్భంగా మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ని పంచముఖ ఆంజనేయ స్వామి వారికి ఉదయం 7:00 గంటలకు స్వామివారికి అర్చకులు చింతలపాటి పవన్ కుమార్ చేతులు మీదుగా పంచామృతాభిషేకం పండ్ల రసాలతో అభిషేకము మరియు తమలపాకులతో సహస్రనామార్చన కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. వారందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## విజయం మనదే అన్న రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా గెలిచేది మీరే చిన్ని అన్న విజయం మనదేనని ఫ్లవర్ బొకే ఇచ్చి ముందస్తు అభినందనలను టిడిపి జిల్లా నాయకులు రాయల సుబ్బారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజా రాయల వేణు అరవింద్ మల్లి పల్లెపా%శీ% రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామనామస్మరణతో మార్మోగిన దాచూరు

● ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కలువాయి, జూన్ 01 (వార్తప్రభ)** నెల్లూరు జిల్లా కలువాయి మండలం దాచూరు గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ ఆంజనేయస్వామి విగ్రహానికి వడతో అల్లిన మాలలు,తమలపాకు మాలలు వివిధ రకాల పూలతో మాలలు అల్లి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు మరియు వాహనాలు వెళ్తున్న వారిని ఆపిమరి వారికి అన్నదానం చేశారు. ఈ పూజ కార్యక్రమంలో అభయ ఆంజనేయస్వామి దేవస్థానం నిర్వాహకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## యశోద కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హనుమజ్జయంతి సందర్భంగా శనివారం ఉదయం దుర్గా ఘాట్ నందు శ్రీ వీరాంజనేయ స్వామివారి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం మధ్యాహ్నంఅన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగానాదెండ్ల రాఘవరావు దీప్తి జ్యువెలర్స్ అధినేత,సంపర సురేష్ కుమార్,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జనసేన పార్టీ నాయకులు అమ్మిశెట్టి వాసు, వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు విశ్వనాథ రవి,కృష్ణానది పురోహితుల సంఘం అధ్యక్షులు బి రామకృష్ణ శర్మ ,ఆళ్ల చిరంజీవి,ఆవాల రామకృష్ణ ,నక్కని రామచంద్రరావు (రాము),ముదిలి ప్రసన్నకుమార్,ఈ కార్యక్రమానికి భక్తులు అశేషంగా విచ్చేసి పూజా కార్యక్రమాల నిర్వహించి అన్న ప్రసాదాన్ని వితరణ కార్యక్రమం జరిగినది యశోద కృష్ణ సేవా సమితి. అధ్యక్షుడు దుక్కా వేణు ,దుక్కా బ్రదర్స్ ఈ కార్యక్రమ బాధ్యతలు స్వీకరించారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,జూన్ 1 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మానస స్కూల్ అఫ్ డాన్స్ గురువు కుమారి ప్రణవి తుమ్మాటి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అంబ పరాకు,వినాయక కౌతం, మూషిక వాహన,మీనాక్షి పంచరత్న,ముద్దుగారే యశోద,విన్నపాలు వినవలె, పలుకే బంగారమయేవ్నా, మరకత మణిమయ,ఇదిగో భద్రాద్రి,గరుడ గమన, బిందుమాలిని తిల్లానా,



అయిగినందిని,శివస్తోత్రం, నటేశ కౌత్వం,షణ్ముఖ కౌత్వం, మొదలైన అంశాలను లౌక్య, సహస్ర, శాన్వి,వేదాక్షరి,అర్పి, పూర్వి, ప్రదీక్ష,హిమ వర్షిత, దక్ష,గగన దీక్షిత, రుషిక, శ్రీనేత,హిమజ ,తేజస్వి,రితిక, చైత్ర శ్రీ,తేజస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి




**అనంతపురం జూన్ 1 (వార్తాప్రభ)**సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్. వి పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు – 2024పై అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు.

# నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సల్లంగా ఉండయ్యా సి పి రామకృష్ణగారూ

■ అరుదైన గౌరవంతో సత్కరించారు అమూల్యమైన బహుమతులు ఇచ్చారు ■ పదవీ విరమణ సిబ్బందికి ఊహించని గౌరవం అందించిన నగర సి పి ■ నగర చరిత్రలోనే అరుదైన నూతన అధ్యాయానికి నాంది పలికిన సి పి కి పదవీ విరమణ ఉద్యోగుల దీవెనలు

**(యేమినేని వెంకట రమణ)**

**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో నగరంలో కానీ వినీ ఎరుగని నూతన అధ్యాయానికి నగర పోలీసు కమిషనర్ పి హెచ్ డి రామకృష్ణ నాంది పలికారు. గతంలో ఏ నగర పోలీసు కమిషనర్ చేయని వినూత్న రీతిలో (శుక్రవారం మే 1 తేదీన)నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ఎవ్వరూ ఊహించని రీతిలో పదవీ విరమణ చేసిన ఆయన పెద్ద మనస్సు ని నేడు పోలీసు శాఖలో ప్రతి ఒక్కరూ కొనియాడుతున్నారు. సుమారు 20 మంది సిబ్బంది శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఐతే వారందరికీ కల్లో కూడా ఊహించని అతిధి మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఎస్ ఐ, ఏ ఎస్ ఐ, స్థాయిలో వారికి ప్రతి ఒక్కరికి వారి వారి గుమ్మం ముందుకు సి పి కార్యాలయం నుండి కారు పంపించి ఆ కారులో సి పి కార్యాలయం వద్ద దించి ఘన స్వాగతం పలికారు. ఇది నిజంగా నగర చరిత్రలోనే ఎప్పుడూ జరగలేదు. అలాగే చివరకు హెూమ్ గార్డులను కూడా అదే స్థాయిలో మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి హెూదా భేదం లేకుండా అందరికీ ఒకేలా గౌరవించి సత్కరించటం అరుదైన,నగర చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఇంతటి గౌరవం తమకు దక్కుతుందని కల్లో కూడా ఊహించని సిబ్బంది వారి ఆనందాన్ని మాటల్లో చెప్పలేని మధురానుభూతిని వ్యక్తం చేశారు. పోలీసులు శాఖలో పరధ్యానంగా సెల్యూట్ చెయ్యకపోతేనే ఇక వారిపై అధికారులు ఎలా వేధించాలో..... విధినిర్వహణలో ఎక్కడ పనిషమేట్ విధులు చేయించాలో



ఆలోచించి ఆలోచించి క్రింది సిబ్బందిని వేధింపులు గురిచేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే.... అలాంటి పోలీసు శాఖలో ఓ ఉన్నతస్థాయి అధికారి తమ కోసం ప్రత్యేక వాహనాలు పంపించిన దృశ్యాలు పదవీ విరమణ చేసిన కుటుంభ సభ్యుల హృదయాల్లో గూడుకట్టుకొన్నాయంటే అతిశయోక్తి కాదు. పైగా సి పి చేతులు మీదుగా సత్కారం పొందిన వారంతా హెూదాలతో సంబంధం లేకుండా అమూల్యమైన కానుకలు కూడా అందుకొన్నామని ఎంతో గర్వంగా చెప్పుకునేలా సి పి రామకృష్ణది గొప్ప మనస్సని పదవీ



విరమణ పొందిన సిబ్బంది కుటుంభ సబ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణ లో ఘనంగా ప్రపంచ పాల దినోత్సవం వేడుకలు




**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగాసమితి ఆవరణ లో గల శ్వేత విప్లవ పితామహుడు కురియన్ , మ్యాక్స్ చట్ట రూపకర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు , ఆంధ్ర ప్రదేశ్ డెయిరీ రంగ వ్యవస్థాపకులలోముఖ్యులు కాకాని వెంకటరత్నం, కాంస్య విగ్రహములకు పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భముగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఐక్యరాజ సమితిలోని ఆహార, వ్యవసాయ సంస్థ పాల వల్ల కలిగే ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 1 నప్రపంచ పాల దినోత్సవం గా పాటిస్తుందని గుర్తు చేసారు.అలాగే నాణ్యమైన పాశ్చరైజ్డ్ పాల వల్ల కలిగే ప్రయోజనాలతో పాటుగా, ప్రస్తుత మార్కెట్టు లో లభ్యమవుతున్న కల్తీ పాలు మరియుపాశ్చరైజ్ చేయని పాల వల్ల కలిగే దుష్ప్రయోజనాలు పై కూడా వినియోగదారులకు అవగహన కల్పించే బాధ్యత సమాజం పై ఉందని, మరి ముఖ్యముగా కృష్ణా మిల్క్‌యూనియన్ కుటుంబ సభ్యులుగా వినియోగదారులకు అవగహన కల్పించాల్సిన బాధ్యతమన పై మరింత వుందని సమితి సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు , సమితి అధికారులుమరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కలుషిత నీటి కాటుకు అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే కారణం

■ మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి ■ డయేరియా బాధితులకు ఉచితంగా చికిత్స అందించాలి ■ తక్షణమే పాడైపోయిన పైపులైన్లు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలి ■ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్




**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే కృష్ణమ్మ చెంతనే ఉన్నా విజయవాడ నగర ప్రజలు తాగునీటి కోసం అల్లాడాల్సిన దుస్థితి వచ్చిందని, కలుషిత నీటి కాటుకు బలికావల్సి వచ్చిందని, వందలాదిమంది డయేరియా బారినపడాల్సిన దయనీయ పరిస్థితి తలెత్తిందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. కలుషిత నీరు తాగి మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే నగరపాలక సంస్థ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, డయేరియా బారినపడిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. జి.కోటేశ్వరరావు శనివారం వన్ టౌన్ లెనిన్ భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'నగరంలో వేసవికి ముందే తాగునీ ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ తరఫున నగర పాలక సంస్థ అధికారులు, మేయర్, ప్రజాప్రతినిధులను కోరాం. స్వయంగా మేయర్ డివిషన్‌లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. కొండ ప్రాంత ప్రజలు తాగునీటికోసం అల్లాడుతున్నారు. పైపులైన్ల కోసం గోతులు తవ్వి వదిలేశారు. అయినా పట్టించుకోలేదు. నగరంలో చాలాకాలం కిందట ఏర్పాటు చేసిన పైపులైన్లు తప్పు పట్టి లీకవుతున్నాయి. పైపులైన్లు సైడుకాలువలు, డ్రైయిన్లలో ఉండటం వల్ల నీరుకలుషితమయ్యే ప్రమాదం ఉందని మేం ముందుగానే హెచ్చరిస్తూ ఉన్నాం. అధికారులు నిర్లక్ష్యంగా లీకైన పైపులకు రబ్బరు ట్యూబులతో మరమ్మతులు చేస్తున్నారని కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. దీనివల్ల నీరు కలుషితం అవుతోంది. ఈ విధంగానే మొగల్రాజపురం ప్రాంతంలో కలుషితనీరు కారణంగా మరణించారు. వందలాదిమంది డయేరియాబారిన పడ్డారు. ఇందుకు పూర్తిగా కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కళ్లు తెరిచి దెబ్బతిన్న పైపులైన్లను తొలగించి కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాలి. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీలుకోవాలి. ఇప్పటికీ కృష్ణానది చెంతనే ఉన్న నగరంలో కూడా ట్యాంకర్ల నీటి పంపిణీ చేయడం అంటే ప్రతిష్టవంతమైన నీటి సరఫరా లేకపోవటమే, ఫలితంగా ట్యాంకర్ల వద్ద ప్రజలు యుద్ధం చేయవలసి వస్తుందన్నారు, ప్రజా ప్రతినిధులు, అధికారులు లేకపోతే సీపీఐ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్దం అవుతుంది' అని జి.కోటేశ్వరరావు చెప్పారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు పాల్గొన్నారు.

# వైసిపికి ప్రతిపక్ష హెూదా కూడా దక్కదు – కేశినేని శివనాథ్ (చిన్ని

■ ఎగ్జిట్ పోల్స్ పై కేశినేని శివనాథ్ హర్షం ■ ఎపిలో కూటమిదే పీఠం అని ప్రకటించిన 18 సంస్థలు ■ నరకాసుర చెర నుంచి బయటపడనున్న రాష్ట్రం ■ జూన్ 4న దీపావళి పండుగ



**విజయవాడ పశ్చిమ,జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో ప్రజల తీర్పు ఎటువైపు ఉందనే విషయం తెటతెల్లమైపోయింది. లోకసభ, అసెంబ్లీ ఎన్నికలకి సంబంధించి 21 సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ప్రకటిస్తే అందులో దాదాపు 18 సంస్థలు ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాబోతుందని ప్రకటించాయని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) హర్షం వ్యక్తం చేశారు. వివిధ మీడియా హౌసులు, సర్వే సంస్థలు శనివారం ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన తర్వాత గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో కేశినేని శివనాథ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే సంస్థలు ఎనౌన్స్ చేసిన ఫలితాల కు మించి ఎన్డీయే కూటమి ఫలితాలు వుండబోతున్నాయన్నారు. ఎన్డీయే కూటమికి జనాదరణ ఏ స్థాయిలో వుందో జూన్ 4వ తేదీ తెలుస్తుందని చెప్పారు. జగన్ సొంత సంస్థలు చేసిన సర్వే మినహా వైసిపి గెలుస్తుందని ఏ సర్వే చెప్పలేదు. 18 సంస్థలు ఎన్డీయే కూటమి గెలుస్తుందనే చెప్పాయని ఆనందం వ్యక్తం చేశారు. జగన్ కి ప్రతిపక్ష హెూదా కూడా దక్కని పరిస్థితి నెలకొని వుందని, ప్రస్తుతం ఆపార్టీ కి కౌంటింగ్ ఏజెంట్లు దొరకని పరిస్థితిలో వున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి అంచనాలు నిజమైయ్యాయని, టిడిపి శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలు జూన్ 4వ తేదీ సాయంత్రం దీపావళి జరుపుకోబోతున్నారని , రాష్ట్రం నరకాసుర చెర నుంచి బయట పడనుందన్నారు. చంద్రబాబు నాయుడ్ని మరోసారి ముఖ్యమంత్రి గా అసెంబ్లీకి పంపించబోతున్నందుకు రాష్ట్ర ప్రజలకు కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళితరత్న పరిశపోగు రాజేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎమ్.డి. ఇర్ఫాన్, ఎన్టీఆర్ జిల్లా గౌడ సాధికార సంఘం కన్వీనర్ పామర్తి కిషోర్, తెలుగు దేశం పార్టీ నాయకులు ఆర్.శివప్రసాద్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 74 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు

**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో శనివారం 2వ, 4వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం74 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు , తొమ్మిది మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున , మిగిలిన 65 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ తెలియజేయటం జరిగింది.

## వాగ్ సెంటర్ లో కరీం ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు

■ ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్. ఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48 వ డివిజనులో శనివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి ,వైసీపీ నాయకులు పెదబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలోబేగ్ మాట్లాడుతూ జ్ఞానానికి,బలానికి, ధైర్యానికి,సాహసానికి ప్రతిరూపమైన హనుమంతుడి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..4వ తారీకు ఎన్ డి ఏ కూటమీ అధికారంలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీం టిడిపి నాయకులు జిల్లా కార్యనిర్వ కార్యదర్శి సర్వేపల్లి రాధాకృష్ణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బోరా కనకారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వ కార్యదర్శి మీర్జా మజాఫర్ బేగ్, భోగవల్లి నాగబాబు,వడ్డది రమణ, దేవరకొండ చక్రవర్తి, సందాక సురేష్, కొలగని అశోక్, పిళ్ళా అచ్చుతారావు, కాళ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కేంద్రంగా నకిలీ మందుల ముఠా

**హైదరాబాద్,జూన్ 1,, (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రాణాలను కాపాడే ఆ మందులను కూడా కొన్ని ముఠాలు నకిలీ చేస్తున్నాయి. ఇలా పలు క్యాన్సర్ మందులకు నకిలీలు తయారుచేసి, మార్కెట్లో సరఫరా చేస్తున్న ఘరానా ముఠా గుట్టును తెలంగాణ రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) అధికారులు రట్టు చేశారు. రెండు నెలలుగా డీసీఏ అధికారులు చేపడుతున్న తనిఖీల్లో జ్వరం, దగ్గు, నొప్పులు, రక్తపోటు, మధుమేహం, చివరికి ప్రాణాంతక క్యాన్సర్‌కు కూడా కేటుగాళ్లు నకిలీ మందులు తయారుచేయటం తెలుసుకుని అధికారులు అవాక్కయ్యారు. ఇవిగాక కాలం చెల్లిన మందులు, వాటిని విక్రయించే అనుమతిలేని మెడికల్ షాపుదారుల దురాశ కూడా రోగుల జేబులను, ఒంటినీ గుల్లచేస్తోంది. ఈ కల్తీ మందుల మాఫియా మీద తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపే క్రమంలో రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి(డీసీఏ) చేస్తున్న దాడులు, తనిఖీల్లో బిత్తరపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కల్తీ మందుల్లో కొన్ని ఇక్కడే తయారవుతుండగా, మరికొన్ని ఉత్తరాది నుంచి దిగుమతి అవుతున్నాయి.హైదరాబాద్‌లో పట్టుబడిన మందుల్లో మెజారిటీ హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కాశీపుర్‌లో తయారైనవవిగా అధికారులు గుర్తించారు. అక్కడ నుంచి కొరియర్ కంపెనీల ద్వారా మందులను తెప్పించి ఇక్కడ విక్రయిస్తున్నారు. వాటిలో యాంటీబయాటిక్స్, రక్తపోటు, కొలెస్ట్రాల్ తగ్గించేవి ఉన్నాయి. ప్రముఖ తయారీ సంస్థలైన సన్‌ఫార్మా, గ్లెన్‌మార్క్ ఫార్మా, అరిస్టో ఫార్మా వంటి సంస్థల మాత్రలు, మందులకు డూప్లికేట్ మందులను తయారుచేసి, చక్కని లేబుల్‌తో వీటిని విక్రయిస్తున్నారు.రాష్ట్రంలో లైసెన్సు లేకుండానే అనేక మెడికల్ షాపులు నడుస్తున్నట్లు తనిఖీల్లో బయటపడుతోంది. రాజధాని నుంచి గ్రామాల వరకు ఇదే పరిస్థితి. మరోవైపు వివిధ నర్సింగ్‌హోంలు కూడా ఎలాంటి లైసెన్స్ లేకుండానే మెడికల్ షాపులు నిర్వహిస్తున్నాయి. గ్రామాల్లో ఆర్ఎంపీలు ఇళ్లలోనే మందుల దుకాణాలు నడుపుతున్నారు. ఈ నకిలీ మందుల మాఫియాలు మందుల షాపులకు పెద్ద మొత్తంలో కమిషన్ ఎరవేసి, ఈ మందులను అమ్మి సొమ్ముచేసుకుంటున్నట్లు విచారణలో అధికారుల దృష్టికి వచ్చింది. నకిలీ మందుల కంపెనీలు, మందుల షాపులు, ఏజెంట్లు.. ఇలా వీరంతా ఒక్కటై జనం ఒళ్లు గుల్లచేస్తున్నారు

# ఫిదా అవుతున్న జనసేన

**కాకినాడ, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో కీలక నియోజకవర్గం పిఠాపురం. అందరి దృష్టి ఆ నియోజకవర్గంలో పైనే ఉంది. పవన్ కళ్యాణ్ పోటీ చేయడమే అందుకు కారణం. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేశారు పవన్. కానీ ఓటమి ఎదురైంది. ఈసారి మాత్రం ఎలాగైనా అసెంబ్లీలో అడుగు పెట్టాలని పవన్ భావించారు. కాపు సామాజిక వర్గంతో పాటు మెగా అభిమానులు అధికంగా ఉండే పిఠాపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. పవన్ తరఫున సినీ ప్రముఖులు వచ్చి ప్రచారం చేశారు. మెగా కుటుంబం మొత్తం తరలివచ్చింది. అయితే అందరికంటే మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ వర్మ పవన్ గెలుపు కోసం అహోరాత్రులు శ్రమించారు. ఎన్ని రకాల ఒత్తిళ్లు వచ్చినా తట్టుకొని పనిచేశారు. పవన్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని కూడా శపథం చేశారు. వాస్తవానికి పిఠాపురంలో వర్మకు గట్టిపట్టు ఉంది. గతంలో ఆయనకు టిక్కెట్ రాకపోతే ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలుపొందారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. తప్పకుండా గెలుస్తానని ధీమాతో ఉన్నారు. సరిగ్గా ఇదే సమయంలో పొత్తులో భాగంగా జనసేనకు సీటు కేటాయించడంతో తెలుగు తమ్ముళ్లు భగ్గుమన్నారు. వర్మ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తారని ప్రచారం కూడా జరిగింది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే చంద్రబాబు వర్మను పిలిచారు. ప్రత్యేకంగా చర్చించారు. దీంతో వర్మ మెత్తబడ్డారు. ఆ మరుసటి రోజు నుంచి పవన్ కోసం ప్రచారం ప్రారంభించారు. అయితే వర్మను ఇండిపెండెంట్ గా పోటీ చేయించేందుకు, లేకుంటే వైసీపీలో చేర్పించేందుకు అధికార పార్టీ చాలా రకాలుగా ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. వందల కోట్లు ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకోసం వైసిపి ప్రయత్నించిందని చెప్పుకొచ్చారు. వందల కోట్ల రూపాయలు సైతం ఆఫర్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ వర్మను కొనుగోలు చేసే శక్తి ఎవరికీ లేదని తేల్చి చెప్పారు. తనకు ఇద్దరు అధ్యక్షులని.. ఒకరు చంద్రబాబు, మరొకరు పవన్ కళ్యాణ్ అని చెప్పుకొచ్చారు. పవన్ కోసం తన భార్య, కుమారుడు సైతం ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన బావమరిదికి ముఖ్యమైన ఆపరేషన్ జరిగిందని..ఇటువంటి సమయంలో పిఠాపురం నియోజకవర్గాన్ని విడిచిపెడితే తప్పుడు సంకేతాలు వెళతాయని తాను వెళ్లలేదన్నారు. చంద్రబాబు ఆదేశాలు తనకు కీలకమని.. పవన్ గెలుపు కోసం కృషి చేయడం ఆనందంగా ఉందని వర్మ చెబుతున్నారు. అయితే వర్మ కామెంట్స్ కు జనసైనికులు ఫిదా అవుతున్నారు. నేరుగా ఫోన్ చేసి అభినందనలు తెలుపుతున్నారు.

# నవతెలంగాణకు పదేళ్లు...

**హైదరాబాద్, జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రత్యేక తెలంగాణ అనే స్వప్నం సాకారం అయి పదేళ్లు అయింది. మొదటి విడత ఉద్యమంలో విజయవంతం కాకతపోయినప్పటికీ రెండో దశ ఉద్యమంలో మాత్రం తెలంగాణ ప్రజలు విజయం సాధించారు. స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంతో పోరాడిన అనేక మంది యువత ప్రాణ త్యాగాలకూ వెనుకడుగు వేయలేదు. సబ్బండ వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి స్వయం పాలన తెచ్చుకున్నాయి. జూన్ రెండో తేదీకి స్వయం పాలన ప్రారంభమై పదేళ్లు అవుతుంది. మరి అనుకున్న విధంగా తెలంగాణ అభివృద్ధి చెందిందా ?. ప్రజల ఆకాంక్షలు నెరవేరేదిశగా తెలంగాణ సాగుతోందా ?రాజకీయ పరిణామాలు ఇతర విషయాలు పక్కన పెడితే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు.. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణకు ఎంతో మార్పు వచ్చింది. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ముందడుగు వేశారు. ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తోంది. హైదరాబాద్ నగరం ఊహించనంతగా విస్తరిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం రికార్డుల స్థాయిలో పెరుగుతోంది. ప్రజలకు అవసరమైన నీరు, విద్య వంటి కనీస అవసరాల విషయంలో ప్రజలు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించింది. తెలంగాణకు పెద్ద ఎత్తున వలస వస్తున్నప్రజల కారణంగా పెరుగుతున్న జనాభా వాళ్ల వారి అవసరాలు తీర్చడం ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సవాల్ గా మారుతున్నప్పటికీ.. వాటిని అందుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.గత పదేళ్లలో హైదరాబాద్ ఎవరూ ఊహించలేని విధంగా ఎదిగింది. పదేళ్ల కిందట ఔటర్ రింగ్ రోడ్ లోపలే హౌసింగ్ ప్రాజెక్టులు ఉండేవి. కానీ ఇప్పుడు ఔటర్ దాటి ఇరవై కిలోమీటర్ల వరకూ నగరం విస్తరిస్తోంది. అందుకే రీజనల్ రింగ్ రోడ్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అది కూడా రూపాంతరం చెందితే.. నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్ నగరం చెన్నై, బెంగళూరు వంటి నగరాలను మించి అతి పెద్ద నగరంగా ఆవిర్భవిస్తుంది. రాజకీయ పార్టీలు .. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసుకున్నా.. సొంత రాష్ట్ర రాజధానిపై మాత్రం ఎప్పుడూ చిన్న చూపు చూపడం లేదు. హైదరాబాద్ కు ఏది అవసరమో అ ప్రాజెక్టులు చేపట్టేందుకు కొత్త ప్రభుత్వం కూడా ఆసక్తిగా ఉంది. మసీని సుందరీకరణ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. అలాగే నలు వైపులా మెట్రోల నిర్మాణానికి సన్నాహాలు పూర్తయ్యాయి. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో నగరంలో ఏ మూలు చూసినా ఫ్లైఓవర్లు.. అండర్ వేలు నిర్మించారు. ట్రాఫిక్ సమస్యలను తీర్చడానికి ప్రయత్నించారు. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం ఓ సవాల్ గా మానే మారింది. అయితే అన్ని సమస్యలు ఒకే సారి పరిష్కారం కాలేవు.. ఒకదాని తర్వాత మరొకటి సమస్యలు పుట్టుకొస్తూనే ఉంటాయి. ఇలాంటి కోణంలో ఆలోచించినప్పుడు.. ఇతర నగరాలతో పోల్చి చూసినప్పుడు గత పదేళ్లలో తెలంగాణ అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందని అనుకోవాలి. ప్రత్యేక రాష్ట్రంలో హైదరాబాద్ భాండాగారంగా మార్చుకోవడంలో సక్సెస్ అయ్యారని అనుకోవచ్చురాష్ట్ర విభజన సమయంలో అందరూ ఎక్కువగా ఆందోళన చెందిన అంశం విద్యుత్. తెలంగాణలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం తక్కువ. అందుకే ఏపీ నుంచి ఎక్కువ కరెంట్ తెలంగాణకు వచ్చేలా విబజన చట్టంలో పెట్టారు. అయితే చాలా వేగంగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా స్వయం సమృద్ధి సాధించింది. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది రాకుండా చూసుకుంది. విద్యుత్ ఉత్పాదక పెంచిందా.. కొనుగోలు చేసిందా అన్న విషయాలను పక్కనపెడితే ప్రజలకు సమస్యలు రాకుండా చూసుకుంది. అలాగే ప్రజలకు తాగు, సాగునీరు విషయంలోనూ ఉమ్మడి రాష్ట్రంలోని సమస్యలను అధిగమించగలిగారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా కుళాయి సౌకర్యం కల్పించారు. వాతావరణం అనుకూలించడం.. కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విషయంలోనూ తెలంగాణ పురోగతి సాధించిందని అనుకోవచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలక అంశం నీరు. అందుకే తెలంగాణ ఏర్పడగానే కేసీఆర్ రీ ఇంజినీరింగ్ చేశారు. ప్రాజెక్టులు రీ డిజైనింగ్ చేశారు. కాళేశ్వరం, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుల స్వరూపాన్ని మార్చి మరింత విశాలమైన ప్రయోజనాలు అందేలా తీర్చిదిద్దారు. కాళేశ్వరం ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేశారు. కానీ పాలమూరు – రరంగారెడ్డి విషయంలో పెద్దగా ముందడుగు వేయలేకపోయారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్నికలకు వెళ్లే ముందు కుంగిపోవడం సమస్యగా మారింది. ఆ ప్రాజెక్టు పునర్వియోగానికి అనేక ప్రయత్నాలు చేయాల్సి ఉందన్న అంచనాలు వేస్తున్నాయి. పదేళ్ల తెలంగాణ పయనాన్ని చూస్తే.. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే.. మెరుగైన అభివృద్ధి సాధించామన్న అభిప్రాయానికి రావొచ్చు. ఈ విషయంలో తెలంగాణ సాధన ప్రయోజనాలను సాధించే దిశగా పయనం సాగుతోందని సంతృప్తి చెందవచ్చని ఉద్యమకారులు అంచనా వేస్తున్నారు.

# ఎండ దెబ్బకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు మృతి

- సింగరేణి కాంటాక్ట్ కార్మికుడంటే ఇంత నిర్లక్ష్యమా
- కాంట్రాక్టు కార్మికుడు విధుల్లో మృతిచెందితే పరమర్శించిన నాధుడే లేడు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి మండలం రుద్రంపూర్ గ్రామ పంచాయతీ తిలక్ నగర్ గ్రామ నివాసి మాజీ వార్డు నెంబర్ శివకుమార్ తండ్రి అంతడుపుల శంకర్ గురువారం సింగరేణి విధుల్లో భాగంగా బఫెర్స్ ని తయారు చేయడం కు వెళుతుండగా మార్గ మధ్యలోఎండ దెబ్బకు సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. వెంటనే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్ తరలించారు పరిస్థితి విషమించడంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ కు శుక్రవారం తరలించిన కుటుంబ సభ్యులు. శనివారం ఉదయం అనుకోని రీతిగా ఖమ్మం ఆస్పత్రిలో మృతి చెందిన అంతడుపుల శంకర్. మృతదేహాన్ని తిలక్ నగర్ వారి నివాసానికి తీసుకెళ్లారు ఆదివారం వారి అంతక్రియలు ఫైవ్ ఇంక్లైన్ మాయాబజార్ లో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయట ఎవరూ తిరగవద్దని ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పలువురు అన్నారు. ఎండ తీవ్రతతో కాంట్రాక్టు కార్మికులకు రక్షణ కరువైందని. రక్షణ చర్యలు చేపడితే ఇటువంటి సంఘటనలు జరగాక పోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంట్రాక్టర్ స్పందించి కుటుంబానికి ఆదుకొని న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**కూకట్ పల్లి, జూన్ 1 (వార్తాప్రభ):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎం ఎల్ ఏ ఆరేకేపూడి గాంధీ మరియు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే నివాసం నుండి అమరవీరుల స్థూపం వద్దకు బయలుదేరి కొవ్వొత్తుల ర్యాలీ లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,121 డివిజన్ బీ ర్ స్ పార్టీ ఉపాధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి,నాగేశ్వర్ రావు, ఎల్లం నాయుడు, సీనియర్ నాయకులు మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తిరుపతి రావు, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, మల్లేష్ యాదవ్,స్వామి,వీరన్న,లక్ష్మణ్ మేస్త్రి,బాలశౌరి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణా రెడ్డి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి



**తొర్రూర్ జూన్1(వార్తా ప్రభ)** స్థానికపట్టణం కేంద్రం లోని ఆలయం లలో, శివారులో ఉన్న పాలకేంద్రం వద్ద భక్తుల సహకారం తో ఏర్పాటు చేసిన భక్తంజనేయ స్వామి మందిరం వద్ద వైశాఖ శుద్ధ దశిమి తిథి ని పురస్కరించుకొని శనివారం హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు చైతన్య శర్మ రాకేష్ శర్మ లు భక్తులచే పంచామృతాల అభిషేక ములు,గోత్ర నామార్చానలు చేశారు.భక్తులకు హనుమత్ వైభవం ను తెలిపారు.ఈ కార్య క్రమం లో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేవి ప్రత్యేక పర్వదినం లు అని ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిని ప్రశంశించారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు రేవూరి శ్రీనివాస్ పూర్ణచందర్ గంగిశెట్టి రమేష్ గోపారపు చంద్రమౌళి మచ్చ సురేష్,వేంశెట్టి జగదీష్, నాయకులు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# వామ్మో జూన్ వచ్చేసింది

- ఫీజుల భారం మొదలయ్యింది
- బడి ఫీజుల మాట వింటేనే భయపడుతున్న తల్లిదండ్రులు సంపాదనలో సగం మేరకు బడి ఫీజులకే మాయం
- ఫీజుల నియంత్రణకు పలువురి డిమాండ్




**విజయవాడ పశ్చిమ,జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద, మధ్యతరగతి కుటుంబాలు జూన్ వచ్చిందంటేనే భయపడిపోతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవు తుందని తలుచుకుంటేనే తల్లిదండ్రుల్లో గుబులు మొదలవుతుంది. నాలుగేళ్ల పిల్లాడు ఎల్ కెజిలో చేరాలంటే అక్షరాలా రూ.25 వేలు చెల్లించాల్సిందే. ఇది కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే, దీంతో పాటు డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రిజి స్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, రవాణా, యూనిఫాం, పుస్తకాలు, పెన్నుల ఖర్చులు అదనం. అంతా కలిపి ఒక్కో పిల్లాడు ఎల్కెజి పూర్తి చేయడానికి రూ.50 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తరగతి పెరిగే కొద్దీ ఈ ఫీజులు కూడా పెరిగిపోతుంటాయి, పదో తరగతి చదవడానికి రూ.లక్షన్న రకు పైగా ఖర్చు చేయక తప్పడం లేదు. విద్య పేరిట కార్పొరేట్ సంస్థలు చేస్తున్న వ్యాపారానికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఫీజులు చెబితేనే విద్యార్థుల తల్లితండ్రుల ప్యూజులు ఎగిరిపోయే పరిస్థితి నెలకొంది. ఏటా జూన్లో ఇదే పరిస్థితి ఉన్నా ఇందుకోసం తల్లిదండ్రులు ఆదాయంలో 59శాతం ఖర్చు చేస్తున్నారు. ప్రతి ఏటా 10 శాతానికి పైగా ఫీజులు పెరుగు తున్నాయి. కార్పొరేట్ స్కూళ్లలో ఎలెకెజికి రూ.25వేలు, 6వ తరగతి నుంచి పాఠశాల ఏ సీటు కావాలన్నా కనీసం రూ. అర లక్ష ఖర్చు చేయాల్సి వస్తోంది. సంపాదనలో సగం మేరకు ఫీజులకే.. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో తల్లిదండ్రుల సంపాదనలో ప్రతి నెల సగం డబ్బులు బడి ఫీజులకే ఖర్చు అవుతుందంటే ఆశ్చర్యం లేదు. జ్రారీన్ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయనే మాట వింటేనే మిడిల్ క్లాస్ కుటుంబాలు ఇప్పటి నుండే అప్పుల కోసం ప్రయత్నం చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజులతో పాటు పాఠశాలల్లో యూనిఫాం, డైరీ, టై, బెల్ట్, బూట్లు అంటూ అధిక మొత్తంలో తల్లిదండ్రుల నుండి లాగుతున్నారు. ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజులపై ప్రభుత్వం నియంత్రణ తీసుకువచ్చే వీధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలలో నియమించే పేరెంట్స్ కమిటీలో కూడా పాఠశాలల యాజమాన్యం అనేక తప్పిదాలకు పాల్పడుతుంది. పాఠశాల యాజమాన్యంకు అనుకూలంగా ఉన్న వారిని పేరెంట్స్ కమిటీ సభ్యులుగా నియామకం చేసి ఎలాంటి సమావే శాలు నిర్వహించకుండానే పేరెంట్స్ కమిటీ ఆమోదం మేరకే ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని అయాయక తల్లిదండ్రులను మోసం చేస్తు న్నారు. విద్యా శాఖ అధికారులు దృష్టి సారించి పాఠశాలలో సౌకర్యాలను పర్యవేక్షించి ఫీజుల నియంత్రణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఉక్కడ అంజన్న సేవలో మాజీ మంత్రి కాలువ



**రాయదుర్గం జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులో వెలసిన ఉక్కడ ఆంజనేయస్వామి మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు శనివారం దర్శించుకున్నారు. ఆంజనేయుడు జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాల్వ శ్రీనివాసులు ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పురోహితులు కాల్వ శ్రీనివాసులు తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సన్మానించారు.

# వడదెబ్బకు వ్యక్తి మృతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కొత్తగూడెం, వడ దెబ్బకి వ్యక్తి మృతి చెందాడు లక్ష్మీదేవిపల్లి మండలం గిరి ప్రసాద్ కాలనీలో వడదెబ్బకు గురై ఏలూరు బాలయ్య (57) అనే వ్యక్తి మృతి చెందాడు. రోజువారి కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్న బాలయ్య రోజు వారిలానే కూలి పనికి వెళ్లగా తీవ్రమైన ఎండల ప్రభావంతో వడదెబ్బ తగిలి మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు

# వినియోగదారులు వస్తు కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా అధికారి మనోహర్



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టేకులపల్లి, వినియోగదారులు వస్తు కొనుగోలులో జాగ్రత్తలు. పాటించాలని జిల్లా తూనికలు, కొలతల అధికారి కె మనోహర్ అన్నారు శనివారం టేకులపల్లి. మాండలంలో జరుగుతున్న వారాంతపు సంతలో కూరగాయలు, మాంసం, పండ్ల దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు తూకపు బాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు తూకాలలో వినియోగదారులను మోసాలకు గురిచేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏవైనా వస్తువు కొనుగోలులో వినియోగదారులు తూకంలో నిశిత పరిశీలన చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వస్తువు బరువు సక్రమంగా ఉన్నదో లేదో వినియోగదారులు పరిశీలించుకోవాలని తెలిపారు. తూకం తక్కువున్నట్లు గమనిస్తే తక్షణమే వ్యాపారులను ప్రశ్నించాలని ఆయన సూచించారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. కూరగాయలు, పండ్ల వ్యాపారులు వినియోగిస్తున్న తూకపు బాట్లను పరిశీలించి ముద్రలు వేయించినట్లు తెలిపారు

# ప్రసన్నాంజనేయ స్వామి భక్తి పాటలు!!!



**మచిలీపట్నం జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బచ్చుపేట ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం భావ తరంగిణి ఆధ్వర్యంలో గాయనీమనులు లలిత, శాస్త్రీయ ,భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలపించారు కార్యక్రమంలో సింగరాజు కళ్యాణి ,డాక్టర్ భార్గవి ,కాళీపట్నపు ఉమ, ఎల్ విజయలక్ష్మి ,విశ్వనాథ శాంతకుమారి లు వివిధ గీతాలను భక్తి పూర్వకంగా ఆలపించారు దీనిలో భాగంగా పలువురు బాల గాయనీమనులు కూడా పాటలు ఆలపించారు ఈ సందర్భంగా డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య, లంకిశెట్టి బాలాజీ ,లయన్ జి రాంబ్రహ్మం, బి హెచ్ వి ఎల్ రాధాకృష్ణమూర్తి, సవరం వెంకటేశ్వరరావు, పూసల మల్లికార్జున ప్రసాద్ , భవిష్య ,కే చంద్రశేఖర్ లు కళాకారులను అభినందించి జ్ఞాపికలు శాలువాలతో సత్కరించారు

# ఏపీసీఈఐ ప్రతిష్టాత్మక అవార్డు గెలుచుకున్న స్నాప్లిక ఫోటోగ్రఫీ అధినేత సోను

## రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఫోటోగ్రఫీ కేటగిరిలో అవార్డు

**విజయవాడ జూన్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ లో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ అవార్డును స్నాప్లిక ఫోటోగ్రఫీ అధినేత సోను గెలుచుకున్నారు. ప్రతి సంవత్సరం సంస్థ ఫోటోగ్రఫీ, ఈవెంట్ మేనేజ్మెంట్,డాన్స్, కల్చర్ యాక్టివిటీస్ లాంటి వివిధ కేటగిరీలో అవార్డులను అందిస్తుంది.2024 సంవత్సరానికి గాను ఫోటోగ్రఫీ విభాగంలో పలువురు పోటీ పడగా స్నాప్లిక ఫోటోగ్రఫీ అధినేత సోను ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకున్నాను.



విజయవాడ నోవాటెల్ హోటల్లో జరిగిన అవార్డ్ మహోత్సవంలో అవార్డు ప్రధానం చేశారు. అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ ఫౌండర్ ప్రెసిడెంట్ జయశంకర్, ఈమా సౌత్ వైస్ ప్రెసిడెంట్ మరియు రెడ్ చారిటీస్ ఈవెంట్ మేనేజ్మెంట్ మరియు మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డివి వినోద్ గోపాల్, ఈమా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు చాట్ ప్రో ఈవెంట్స్ అండ్ మేనేజ్మెంట్ లిమిటెడ్ డైరెక్టర్ సాగర్ పింగాలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు సోను.స్నాప్లిక ఫోటోగ్రఫీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలు ఫోటోగ్రఫీ చేయడమే కాకుండా, పలు సందర్భాలలో ప్రజలకు సందేశాత్మక, ఉపయోగకరమైన ఫోటోగ్రఫీ అందించడంలో ప్రత్యేకత చాటుకున్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ రవిశంకర్, వైస్ ప్రెసిడెంట్ గుప్తా, కోశాధికారి మహేష్ కుమార్, సభ్యులు హసీనా, రవ్వ హరిష్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.అవార్డు అందుకున్న స్నాప్లిక అధినేత సోను ను పలువురు ప్రముఖులు స్థానిక ప్రజలు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం వండాలి..

● మధ్యాహ్న భోజన ఏజన్సీ ల ఒక రోజు శిక్షణ లో ఏ. డి.



**పెడన,జూన్ 1 (వార్తాప్రభ) :** ప్రతీ విద్యార్థి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేలా పరిశుభ్రమైన, నాణ్యమైన, రుచికరమైన వంటలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం కృష్ణ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి.మనోహర్ నాయక్ అన్నారు. పెడన మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రం లో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు శనివారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోవు విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక మెనూ నీ రూపొందించారని కుకింగ్ ఏజెన్సీ లు దానికనుగుణంగా వంటలు చేయాలన్నారు.ఇందులో భాగంగా తిరుపతి తాజ్ హోటల్ చెఫ్ లు చేసిన వంటల వీడియోలు కుకింగ్ ఏజెన్సీ లకు ఐ. ఎఫ్. పి ప్యానెల్ ద్వారా చూపించి శిక్షణ ఇచ్చారు. ఎం ఇ వో 1 ఎం వి ఎస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలకు హాజరయ్యే విధ్యార్థులు ఎదిగే వయస్సు కల్గి వుంటారని కావున మంచి పౌష్టిక ఆహారం అందించుట వలన వారి భౌతిక, మానసిక ఆరోగ్యం అభివృద్ధి అవుతుందన్నారు. ఎం ఇ వో – 2 వై వి హరనాథ్ మాట్లాడుతూ 65 మంది మధ్యాహ్న భోజన ఏజెన్సీ లు ఈ శిక్షణలో పాల్గొన్నారని, మధ్యాహ్న భోజన తయారీపై మహిళలకు పోటీలు నిర్వహించారని ప్రథమ స్థానంలో 5 వ వార్డు ఉర్దూ బాలికల పాఠశాల , ద్వితీయ స్థానంలో ఉప్పలకలవగుంట ప్రాథమిక పాఠశాల, తృతీయ స్థానంలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచాయని , ఆయా కుకింగ్ ఏజెన్సీ లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ శిక్షణకు నందమూరు హైస్కూల్ ఏజెన్సీ కట్టా రాజకుమారి మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా ఆపరేటర్ నరసింహా, మండల ఆపరేటర్ అబ్దుల్ రహీం ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ ఎం డి . రఫీఉల్లా సిఆర్ ఎం టీ (సి ఆర్ పి ) లు, ఐ పి ఆర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ల నియామకం







**కాకినాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** సేవా కార్యక్రమాలతో ముందుకు దూసుకు వెళుతున్న నారా లోకేష్ యోజన ఫౌండేషన్ రాష్ట్ర టీం నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్,అచ్చెన్న నాయుడు, టీడీ జనార్థన్ స్ఫూర్తితో నారాయణ లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర మీడియా కో–ఆర్డినేటరుగా పున్నాన కామేశ్వరరావు, ఏలూరు జిల్లా నూజివీడు ఫౌండేషన్ అధ్యక్షులుగా పూజారి జగన్నాధ రావు, ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గొర్లె కిరణ్ నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ అన్నారు.

# ఆంజనేయ స్వామికి వెండి హారం బహూకరణ



**కృత్తివెన్ను,జూన్ 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కృత్తివెన్ను మండలం లోని గాంధీనగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారికి భక్తులు వెండి హారాన్ని బహుకరించడం జరిగింది. గాంధీనగరం గ్రామ నివాసులైన పిన్నెంటి వీర వెంకటరత్నారావు( జీపు చంటి ) వారి కుమారులు ప్రత్యేకంగా తయారు చేయించిన హారాన్ని స్వామివారికి శనివారం నాడు అలంకరించారు. సుమారు 30 వేల రూపాయలు విలువ కలిగిన హారాన్ని స్వామివారికి బహుకరించటం ఎంతో హృదయానందంగా ఉందని రత్నరావు మరియు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం రత్నారావు తన కుటుంబ సభ్యులందరితో కలసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఘనంగా లక్ష మల్లెల అర్చన



**విస్సన్నపేట,జూన్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో సత్తుపల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శంకు చక్ర శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానంలో లక్ష మల్లెల అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# వృద్ధురాలుకి నిత్యావసర వస్తువుల అందజేత



**కాకినాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** కాకినాడ సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మహాలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కాకినాడ రెయిన్బో క్లబ్ ఆధ్వర్యంలో వెంకట్ నగర్ కు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వృద్ధురాలికి రెండు నెలలకు సరిపడే విధంగా నిత్యవసర వస్తువులు,25 కేజీల బియ్యం అందజేసారు.గత సంవత్సర కాలంగా ప్రతీ నెలా ఈ వృద్ధ మహిళకు సహకారం అందిస్తూ తమ దైనశైలిలో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాస్, గవర్నర్ ఏరియా రేపర్సెంటివ్ అలై సతీష్, జోన్ చైర్మన్ అలై లక్ష్మి నాగేంద్ర, ప్రెసిడెంట్ అలై బాలా త్రిపురసుందరి, వైస్ ప్రెసిడెంట్ సబిత, సభ్యులు రత్నం రాజు, లహరి తదితరులు పాల్గొన్నారు.

# హనుమజ్జయంతి నాకెంతో ప్రియమైన రోజు మాచవరం దాసాంజనేయుని సేవలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** అతులిత బలధాముడు, అంజనీదేవి పుత్రుడు, జ్ఞానులలో అగ్రగణ్యుడు, సకల గుణ సంపన్నుడైన శ్రీ హనుమానుని జయంతి తనకెంతో ప్రీతికరమైన రోజు అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలు శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తెల్లవారు జామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రసన్నం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాచవరం దాసాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన పూజాది కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవస్థానం నందు ధూప దీప నైవేధ్యాలతో పూజలు నిర్వహించారు. అంజనీపుత్రుడైన ఆంజనేయుడు మహా బలవంతుడు, పరాక్రమశాలి అని.. అంతకుమించి శ్రీరామచంద్రునికి పరమభక్తుడిగా దాస్యభక్తిని చాటారన్నారు. శ్రీ రామనామస్మరణ ఎక్కడ జరిగితే అక్కడ హనుమంతుల వారు కొలువై ఉంటారని, ఆవిధంగా ఆంజనేయుడు మనమధ్యే ఉన్నారని చెప్పారు. స్వామి వారి జీవితంలో ధైర్యం, వివేకం, సంయమనం ప్రధానంగా కనిపిస్తాయన్నారు. ఎవరైతే ఆ అతులిత బలధాముని మనసారా సేవిస్తారో వారికి అష్టసిద్ధులు ప్రాప్తిస్తాయని పేర్కొన్నారు. ఆ ప్రసన్నాంజనేయుని దివ్య ఆశీస్సులు సెంట్రల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని.. స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రతీ ఒక్కరూ జీవితంలో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# గ్రామీణ ప్రాంతాల నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం



**ఎమ్మిగనూరు,జూన్ 1 (వార్తాప్రభ) :** కర్ణాటక రాష్ట్రానికి చెందిన మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సెబ్ సిఐ భార్గవ్ రెడ్డి తెలిపారు. కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణకాంత్ మరియు అడిషనల్ ఎస్పీ సెబ్,నాగరాజు ఆదేశముల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్,సెబ్,కర్నూల్ రవికుమార్ మరియు స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ సెబ్ ఎమ్మిగనూరు సిఐ భార్గవరెడ్డి మరియు పోలీసులు ఆధ్వర్యంలో జరిపిన దాడులలో నందవరం మండలం కనకవీడు గ్రామమునకు సుమారు రెండు కిలోమీటర్ల గల దస్తగిరయ్య దర్గా వద్ద అక్రమ మద్యం కేసులో 576 (90 ఎంఎల్) ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ స్వాధీనం చేసుకున్నారు,చేసుకున్న వాటి విలువ మార్కెట్లో దాదాపు 37000 వేలు,కేసు వివరములు నందవరం మండలం కనకవీడు గ్రామానికి చెందిన బి ఎం వెంకటేష్ వయస్సు 29, అరెస్టు చేసి రిమాండుకు తరలించడమైనది.ఈ దాడులలో ఎమ్మిగనూరు ఎస్సై సత్యనారాయణ,హెడ్ కానిస్టేబుల్స్,వి లింగ ప్రసాద్,ఎ గోపాల్, కానిస్టేబుల్స్ భరత్,నరసింహారెడ్డి,ఇందుమతి లు పాల్గొన్నారు.సెబ్,సిఐ మాట్లాడుతూ ప్రజలు అక్రమ మద్యం గురించి ఫిర్యాదు చెయ్యదలిచినచో 9440902579 కు ఫోన్ చేసి సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి కఠిన చర్యలు తీసుకొనబడును.

# "లలిత" 100 పడకల మల్టీ ఫెసిలిటెంగ్ హాస్పిటల్ ప్రారంభం

● ప్రారంభించిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులు సి దామోదర్ రాజనరసింహ






**కుత్బుల్లాపూర్,జూన్ 1 (వార్తాప్రభ) :** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ లలిత ఆస్పత్రి వర్గాలకు సూచించారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి మహాదేవపురంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, జంట సర్కిళ్ల కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి,టీపీసీసీ ప్రతినిధి సొంటిరెడ్డి పున్నారెడ్డి,జంట నగరాల వై.ఎఫ్.సి.ఏ. అధ్యక్షులు దంపబోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి భీమ్ భరత్,ఆస్పత్రి చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల, డైరెక్టర్ల బృందం తో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజానర్సింహా మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలానే లక్ష్యంతో లలిత హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అత్యాధునిక పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో ఇంత పెద్ద ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో సంతోషకరం అన్నారు...పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫిజులతో నాణ్యమైన వైద్యాన్ని ఆందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.అనంతరం లలిత ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి గుర్రాల మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్షను లేకుండా పేద ప్రజలకు,రోగులకు సకాలంలో మెరుగైన వైద్యాన్ని అందించాలానే లక్ష్యంతోనే ఈ ప్రాంతంలో లలిత 100 పడకల మల్టీ ఫెసిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామని తెలిపారు.. తమకు స్థానిక నాయకులు ప్రజలంతా సహకరించాలని కోరారు.హాస్పిటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజ్,విజయ్ రామిరెడ్డి, అడ్వకెట్ యస్.కమలాకర్, తెలంగాణ సాయి,దరువు అంజన్న,సిద్దనోళ్ల సంజీవరెడ్డి, లలిత హాస్పిటల్ సీఈఓ. హరీష్ రెడ్డి,ఎండీ వై.యాదగిరి రెడ్డి,కో ఆర్డినేటర్ పట్నాల జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్

● గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌కు ఘనస్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.





**గన్నవరం,జూన్ 1 (వార్తాప్రభ) :** విదేశీ పర్యటన ముగించుకుని కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి వైయస్.జగన్ శనివారం విజయవాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌కు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, శ్రేణులు ఘనస్వాగతం పలికారు. అనంతరం విమానాశ్రయం నుంచి సీఎం వైయస్.జగన్ నేరుగా తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు.

# ఎస్ వి వైద్య కళాశాల పూర్వ వైద్య విద్యార్థుల అపూర్వ కలయిక




**తిరుపతి,జూన్ 1 (వార్తాప్రభ) :** ఎస్ వి వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించి వివిధ దేశాల్లో,వివిధ ప్రాంతాలలో స్థిరపడ్డ2003 సంవత్సరపు వైద్య విద్యార్థులందరూ శనివారము వారు చదువుకున్న ఎస్వీ వైద్య కళాశాలను సందర్శించి, వివిధ విభాగాల కెళ్ళి వారి వారి క్లాస్ రూంలో ఆనాటి రోజులను తలుచుకొని , మరపురాని రోజులను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్ వి వైద్య కళాశాలలో చదువుకున్న రోజుల్లో వారి తీపి గుర్తులను, వారికి వైద్య విద్యను నేర్పిన గురువులు గురించి చర్చించుకున్నారు. ఈ ఎస్ వి వైద్య కళాశాల మాకు ఎంతో గుర్తింపు ఇచ్చింది, కావున మేము చదువుకున్న వైద్య కళాశాలకు ఏదైనా ఒక గొప్ప పని చేసి పెట్టాలని ఒక కృత నిశ్చయంతో ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని పూర్వ వైద్య విద్యార్థులు తెలిపారు.2003 సంవత్సరపు పూర్వ వైద్య విద్యార్థుల దాదాపు 120 మంది తో అపూర్వ కలయిక జరిగినది.అందులో ఒక ఐ.ఏ.ఎస్ ఒక ఐ.పీ.ఎస్ కూడా ఉన్నారు. డాక్టర్ రూపేష్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ జయచంద్ర భాను, డాక్టర్ హేమేంద్రనాథ్ ,డాక్టర్ భాను, డాక్టర్ రాజేష్, డాక్టర్ రత్నాకర్ రెడ్డి డాక్టర్ స్రవంతి, డాక్టర్ హిమబిందు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ జగదీష్, డాక్టర్ సుమ, డాక్టర్ ఆయేషా, డాక్టర్ బిందు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 13 ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపు కేంద్రాలు



**హైదరాబాద్,జూన్ 1 (వార్తాప్రభ) :** హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 13 ప్రాంతాల్లో 16 హాల్స్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిజాం కాలేజీలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో 3 చోట్ల పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో 20 టేబుళ్లు, యాకుత్‌పురాలో 24 రౌండ్లలో, చార్మినార్ నియోజకవర్గంలో 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.

# ఆడవారిలో ఈ లక్షణాలు ఉంటే క్యాన్సర్ ఉన్నట్లేనట..












ఆడవారు తమ ఆరోగ్యాన్ని ఎక్కువగా పట్టించుకోరు. నిర్లక్ష్యం చేస్తారు. వారు నిర్లక్ష్యం చేసే చిన్న సమస్యలే తీవ్రమైన సమస్యలకి దారి తీస్తాయి. ఇంట్లోని వారందరి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు. కానీ, తమ ఆరోగ్యాన్ని చూసుకోవడం మర్చిపోతారు. దీని వల్ల చాలా సమస్యలు వస్తాయి. వీటికి సంబంధించిన లక్షణాలను మనం పట్టించుకోకపోతే అవి ప్రాణాంతకమవుతాయి. ఈ నేపథ్యంలోనే ఆడవారికి వచ్చే క్యాన్సర్ లక్షణాల గురించి తెలుసుకోండి. బ్రెస్ట్ క్యాన్సర్ అనేది ఆడవారిలో వచ్చే సాధారణ సమస్య. సరైన ట్రీట్‌మెంట్ అందిస్తే వ్యాధిని చాలా వరకూ నయం చేయొచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలను పట్టించుకోకపోవడం వల్ల సమస్య తీవ్రమవుతుంది. రొమ్ము, చంకలో గడ్డలు, రొమ్ము పరిమాణ, ఆకృతిలో మార్పులు, తల్లి పాలు కాకుండా చనుమొనల ఇతర ద్రవాలు రావడం బ్రెస్ట్ క్యాన్సర్ ప్రధాన లక్షణాలు. రొమ్ములపై చర్మం కుంగిపోవడం, ఎర్రబడడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు.

**ఒవేరియన్ క్యాన్సర్..** ఈ రెండు క్యాన్సర్స్ ప్రధానంగా మహిళల్లో కనిపిస్తాయి. అండాశయ క్యాన్సర్‌ని సైలెంట్ కిల్లర్ అంటారు. అండాశయంలో సాధారణ కణాల పెరగడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. పొత్తికడుపు ఉబ్బరం, వాపు, తిన్న తర్వాత అకస్మాత్తుగా నిండిన అనుభూతి, పెల్విక్ అసౌకర్యం, నొప్పి, మలబద్ధకం, తరచుగా మూత్రవిసర్జన చేయాలనే కోరిక వంటి ప్రేగు అలవాట్లు అండాశయ క్యాన్సర్ ప్రధాన లక్షణాలు.

**రెక్టల్ క్యాన్సర్..** ఈ క్యాన్సర్ కూడా ఎలాంటి లక్షణాలని చూపించదు. ప్రపంచంలో క్యాన్సర్ మరణాలకి ఇది రెండో ప్రధాన కారణం. ప్రేగు అలవాట్లలో మార్పులు, మలంలో రక్తం, పొత్తికడుపు నొప్పి, ఆకస్మిక బరువు తగ్గడం, అలసట, ఈ క్యాన్సర్‌కి ప్రధాన లక్షణాలు..

**లంగ్, స్కిన్ క్యాన్సర్..** చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో లంగ్ క్యాన్సర్ కూడా ఒకటి. దీర్ఘకాలిక దగ్గు, దగ్గుతో పాటు రక్తం, ఊపిరి ఆడకపోవడం, ఛాతీ, నొప్పి, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటివన్నీ లంగ్ క్యాన్సర్ ప్రధాన లక్షణాలు. కొత్త చర్మం పెరుగుదల, పుండ్లు చర్మ క్యాన్సర్ ప్రధాన లక్షణాలు. ఇప్పటికే ఉన్న పుట్టుమచ్చలో ఏవైనా మార్పులని గమనించాలి. రంగులో తేడా, పరిమాణంలో తేడా ఉంటే గమనించాలి. సడెన్‌గా బరువు తగ్గడం క్యాన్సర్స్ ప్రధాన లక్షణం. రెగ్యులర్‌గా అలసట, తీవ్రమైన నొప్పి, జ్వరం, రాత్రి చెమటలు అన్నీ క్యాన్సర్స్ సాధారణ లక్షణాలు.

**సెర్విక్ క్యాన్సర్..** సెర్విక్ క్యాన్సర్.. గర్భాశయంలో అసాధారణ కణాల పెరుగుదలని గర్భాశయంలోని లోతైన కణజాలాలను ప్రభావితం చేస్తుంది. శరీరంలోని ఇతర భాగాలకు ముఖ్యంగా ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రాశయం, యోని, పురీషనాళానికి వ్యాపిస్తుంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..** రెగ్యులర్ చెకప్స్ అవసరం. మామోగ్రామ్స్, పాప్ స్మియర్, ఇతర స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్స్‌ని ముందుగానే గుర్తించొచ్చు. హెల్దీ ఫుడ్, రెగ్యులర్ వర్కౌట్, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడం వంటి క్యాన్సర్ ప్రమాదాన్ని దూరం చేస్తాయి. రెగ్యులర్‌గా అంకాలజిస్ట్ సాయంతో చెకప్ చేయించుకోవాలి. ఏవైనా లక్షణాలు గమనిస్తే ముందుగా గురించి ట్రీట్‌మెంట్ తీసుకోవడం మంచిది.

# గుడివాడ లో అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

● తెల్లవారు జాము నుండి దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు.. ● అభయ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలి.. ● చిన్న ఏరుకపాడు గ్రామంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వెనిగండ్ల రాము.. ● పార్క్ రోడ్‌లో పెద్ద ఎత్తున భక్తులకు పానకం మరియు అన్న ప్రసాద వితరణ..









**గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** పట్టణంలో వాడ వాడల హనుమత్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. పట్టణం లోని ఆంజనేయ స్వామి వారి దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. జై హనుమాన్ నామస్మరణలతో దేవాలయాల ప్రాంగణాలు మారుమోగుతున్నాయి. వేడుకల్లో భాగంగా తెల్లవారు జాము నుండి స్వామివారికి వేద పండితులు విశేష అభిషేకాలు.. తమల పాకుల అర్చనలు.. కుంకుమ ఇతర శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పందిళ్లు ఏర్పాటు చేసి హనుమత్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించుకుంటున్నారు. స్వామి వారి ఆశీస్సులతో ఎంతో వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు జరిగాయని వేద పండితులు తెలియజేశారు.

**అభయ ఆంజనేయ ఆశీస్సులు అందరికీ ఉండాలి : మాజీ ఎమ్మెల్యే రావి..** అభయ ఆంజనేయ ఆశీస్సులు అందరికీ ఉండాలనీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. హనుమన్ జయంతి సందర్భంగా స్థానిక పెద ఎరుకపాడులో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానములో శనివారం హనుమన్ జయంతి ని తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ లతో పాటు మాజీ ఎమ్మెల్యే రావి పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కావూరి శ్రీధర్, ఆలయ చైర్మన్ దారపురెడ్డి మణేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు దేవులపల్లి మారుతి స్వామినాధ శాస్త్రి, కమ్మిలి సుబ్రహ్మణ్యం, దేవస్థాన ప్రధాన అర్చకులు పాలడుగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**చిన్న ఏరికిపాడు గ్రామంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వెనిగండ్ల రాము :** హనుమాన్ జయంతి సందర్భంగా.. చిన్న ఏరికిపాడు గ్రామం లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై వీక్షించిన గుడివాడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెనిగండ్ల రాము గారు, కృష్ణ జిల్లా టి.ఎన్.ఎస్.ఎఫ్. అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, సూరగాని సూరిబాబు, విజయంద్ర మరియు కనకదుర్గయ్య తదితరులు పాల్గొన్నారు. హిందూ చైతన్య వేదిక, ఆజాద్ హిందూ బోర్డుల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో హనుమత్ జయంతి శోభాయాత్ర, భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కురాళ్ళ శ్యాంసుందర్, పూనూరు చంద్రశేఖరరెడ్డి, ముడెడ్ల శ్రీధర్, యక్కలి మ-ణిదీప్, జగత్, సానా వాసు, రవి, గుర్రం మురళీ, యోగా శ్రీనివాస్, వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**పార్క్ రోడ్ లో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం :** స్థానిక పార్క్ రోడ్డు లో వేంచేసి యున్న భక్తా ఆంజనేయస్వామి వారి దేవాలయం నందు హనుమాన్ జయంతి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు పెద్ద ఎత్తున పానకం మరియు అన్న ప్రసాదం వితరణ జరిగినది. ఈ యెక్క కార్యక్రమం దేవాలయ పూజరి గారైన సుబ్రహ్మణ్యం గారు (అప్పి) నిర్వహించినారు. కార్యక్రమంకు విశిష్ట అతిధులుగా వెనిగండ్ల రామకష్ణ, గోకరకొండ బలరాం, పెద్ది కిషోర్, పిడుగు గోపి, కె.పి. ఠాగూర్, సి.హెచ్. రఘు మరియు శాయన కృష్ణాఅర్జున గారు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్ కాళీమాతను ఎక్కువగా పూజిస్తారట!

● 75 సినిమాలు పూర్తిచేసిన వెంకటేశ్
● ఆయన ఫోన్స్ ఎక్కువగా వాడరన్న రాఘవ
● ఆధ్యాత్మిక భావాలు ఎక్కువని వెల్లడి
● రమణ మహర్షి బుక్స్ చదువుతారని వివరణ




వార్తాప్రభ సినిమా..

వెంకటేశ్ .. సుదీర్ఘమైన తన కెరియర్ లో ఆయన 75 సినిమాలు పూర్తి చేశారు. వివాదాలకు దూరంగా .. విజయాలకు దగ్గరగా ఉండే వెంకటేశ్ ను చాలామంది అభిమానిస్తూ ఉంటారు. వెంకటేశ్ గురించి బయటివారికి తెలిసింది చాలా తక్కువ. అందువలన ఆయన విషయాలను తెలుసుకోవడానికి అంతా ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి వెంకటేశ్ గురించి ఆయన మేకప్ మెన్ రాఘవ మాట్లాడుతూ .. "శత్రువు సినిమా వచ్చిన ఆ సమయంలో వెంకటేశ్ గారు చాలా ఎగ్రెసివ్ గా ఉండేవారు. కానీ ఆ తరువాత ఏదో మిరాకిల్ జరిగినట్టుగా ఆయనలో ఒక అద్భుతమైన మార్పు రావడం నేను గమనించాను. సందర్భానికి తగినట్టుగా మాట్లాడటం .. ఇతర విషయాలలో జోక్యం చేసుకోకపోవడం బాగుందనిపించింది" అని అన్నారు. "వెంకటేశ్ గారు పెద్దగా టెన్షన్స్ పెట్టుకోరు. ఫోన్లు కూడా ఎక్కువగా ఉపయోగించరు. ఆయనకి సిగరెట్ గానీ .. ముందుగాని అలవాటు లేదు. వచ్చామా .. షూటింగు అయిందా .. ఇంటికి వెళ్లిపోయామా అన్నట్టుగానే ఉంటారు. మొదటి నుంచి కూడా అంతే. ఆయన కాళీమాత భక్తుడు. రమణ మహర్షి గురించిన పుస్తకాలను ఆయన ఎక్కువగా చదువుతారు" అని చెప్పారు.

# సల్మాన్ ఖాన్ హత్యకు పాక్ నుంచి ఏకే 47 తుపాకులు.. పోలీసుల విచారణలో వెల్లడి

● హీరో కదలికలపై 15- 20 మందితో నిఘా ● పన్వేల్ లోని ఫాంహౌస్ వద్ద బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుల తిష్ట ● సల్మాన్ కారును చుట్టుముట్టి కాల్పులు జరిపేందుకు ప్రణాళిక




బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ను అంతమొందిస్తామని ప్రతిజ్ఞ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్.. ఆ దిశగా భారీ ప్రణాళికలే వేసినట్లు తాజాగా బయటపడింది. సల్మాన్ కదలికలపై నిరంతరం నిఘా వేయడంతో పాటు ఆయన కారును చుట్టుముట్టి కాల్పులు జరపాలని ప్లాన్ చేసినట్లు పోలీసుల పరిశోధనలో బయటపడింది. ఇందుకోసం పాకిస్థాన్ నుంచి ఏకే 47 సహా పలు ఆయుధాలను కొనుగోలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పాక్ కు చెందిన ఓ ఆయుధాల సప్లయర్ నుంచి ఏకే 47, ఎం 16, ఏకే 92, హై కాలిబర్ ఆయుధాలను తెప్పించినట్లు పేర్కొన్నారు. బాంద్రాలోని సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద కాల్పుల ఘటన ఇటీవల సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు పలు సంచలన విషయాలు తెలిశాయని సమాచారం. ఈ కాల్పుల ఘటన కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని బిష్ణోయ్ గ్యాంగ్ లీడర్ లారెన్స్ బిష్ణోయ్ హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కాల్పుల కేసును లోతుగా దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో ఇద్దరు అనుమానితులను ప్రశ్నించగా.. సల్మాన్ ను హత్య చేయడానికి బిష్ణోయ్ గ్యాంగ్ భారీ ప్రణాళిక రచించినట్లు బయటపడింది. ముంబైలోని బాంద్రాలో ఉన్న సల్మాన్ నివాసంతో పాటు పన్వేల్ లోని ఆయన ఫాంహౌస్ వద్ద బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు నిఘా పెట్టారని పోలీసులు తెలిపారు. హీరో కదలికలను ఎప్పటికప్పుడు గమనించేందుకు ఏకంగా పాతిక మంది వరకు ఫాంహౌస్ సమీపంలో తిష్ట వేశారని చెప్పారు. కాగా, రాజస్థాన్‌లో కృష్ణజింకలను వేటాడి చంపిన కేసులో సల్మాన్ ఖాన్ పేరు బయటకు వచ్చిన నాటి నుంచి బిష్ణోయ్ గ్యాంగ్ ఆయనను టార్గెట్ చేసింది.

# నిఖిల్ బర్త్ డే స్పెషల్ .. 'స్వయంభూ' పోస్టర్!

ఈ మధ్య కాలంలో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న హీరోల జాబితాలో నిఖిల్ కూడా కనిపిస్తాడు. 'కార్తికేయ 2'తో 100 కోట్ల హీరో అనిపించుకున్న ఆయనకి, ఆ తరువాత ఆ స్థాయి హిట్ పడలేదు. అయితే ఆయన చేతుల్లో మాత్రం మంచి మంచి ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో 'స్వయంభూ' ఒకటి. త్వరలో నిఖిల్ నుంచి రానున్న సినిమా ఇదే. ఈ రోజున నిఖిల్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ సినిమా టీమ్ ఆయనకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త పోస్టర్ ను వదిలారు. నిఖిల్ లుక్ డిఫరెంట్ గా ఉంది .. యుద్ధరంగంలో ఆయన ఉన్నాడనే విషయం ఈ పోస్టర్ ద్వారా అర్థమవుతోంది. చారిత్రక నేపథ్యంలో ఈ కథ నడుస్తుందనే విషయం స్పష్టమవుతోంది. ఈ సినిమా యూనిట్ కి నిఖిల్ థ్యాంక్స్ చెబుతూ, షూటింగులో ప్రతి రోజు ఎంతో ఎంజాయ్ చేస్తున్నాననీ, చాలా ఎగ్జైటింగ్ గా ఉందని సమాధానమిచ్చాడు. పిక్సెల్ స్టూడియోస్ వారు నిర్మిస్తున్న ఈ సినిమాకి రవి బస్రూర్ సంగీతాన్ని సమకూర్చాడు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో, కథానాయికగా సంయుక్తా మీనన్ కనిపించనుంది.

# రాజేంద్ర నగర్‌లో గ్రంథాలయం నందు జయప్రదంగా వేసవి విజ్ఞాన శిబిరం




**గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్ లోని తృతీయ శ్రేణీ శాఖా గ్రంథాలయం నందు కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం విజయవంతంగా కొనసాగుతున్నాయి. శనివారం మాజీ గ్రంథాలయ ఉద్యోగి అవిర్నినేని వెంకటేశ్వరరావు, సాహితి స్రవంతి నిర్వాహుకుడు లంకా సురేంద్ర లు విద్యార్థినీ విద్యార్ధులచే సరస్వతి దేవి శ్లోకం, శతక పద్యాలు, పాడించారు. ఆ తరువాత డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి, నీతికథలపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ నిర్వహురాలు పి.శాంతి మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 12న ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**విజయవాడ, జూన్ 1 (వార్తాప్రభ) :** జూన్ 12న ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తామని పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పునరుద్ఘాటించారు. 1-10 తరగతుల విద్యార్థులకు విద్యా సామాగ్రిలో భాగంగా అన్ని సబ్జెక్టుల టెక్స్టుబుక్‌లతో పాటు టోఫెల్ వర్క్‌బుక్, ఫ్యూచర్ స్కిల్స్ సబ్జెక్ట్ టెక్స్టుబుక్‌లతో పాటు 3 జతల యూనిఫాంలు,స్కూల్ బ్యాగులు, బెల్ట్,ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు.. అదేవిధంగా 1-5 తరగతుల విద్యార్థులకు వర్క్‌బుక్‌లు, 6-10 తరగతుల వారికి నోట్‌బుక్‌లు, షూ(బూట్లు )అందజేయబడతాయని ప్రవీణ్ ప్రకాష్ స్పష్టం చేశారు.



శనివారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చిట్టి గూడూరు వాస్తవ్యులు వీర్ల కృష్ణ యాదవ్ (యాదవ సంఘం నాయకులు, బి.జే.పీ. కృష్ణాజిల్లా నాయకులు) పుట్టినరోజు సందర్భంగా కరుణాపీఠం వృద్ధాశ్రమలోని వృద్ధులకు అన్నదానం మరియు చీరలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, మాకుల సత్యం, యాదవ సంఘం యూత్ నాయకులు వీర్ల గోపి, కంతేటి హరిబాబు, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :**

# టీడీపీ కౌంటింగ్ ఏజెంట్లను ఘర్షణలకు ప్రేరేపిస్తున్న బాబుపై చర్యలు తీసుకోవాలి

● ఎన్నికల సంఘాన్ని కోరిన వైసీపీ బృందం



**విజయవాడ,జూన్ 1 (వార్తాప్రభ) :** కౌంటింగ్ రోజున అల్లర్లు సృష్టించేలా తెలుగుదేశం కౌంటింగ్ ఏజంట్లను రెచ్చగొడుతున్న చంద్రబాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృందం కోరింది. ఈ మేరకు శనివారం వెలగపూడి సచివాలయం నందు డిప్యూటీ సీఈఓ విశ్వేశ్వరరావును కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా అరాచకాలు సృష్టించేందుకు టీడీపీ కుట్రలు పన్నుతోందని మల్లాది విష్ణు ఆరోపించారు. తెలుగుదేశం కౌంటింగ్ ఏజంట్లకు ట్రైనింగ్ క్యాంపులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీ కౌంటింగ్ ఏజంట్లను తరిమికొట్టాలని.. కౌంటింగ్ ప్రాంతంలో లేకుండా చేయాలని రెచ్చగొట్టేలా బాబు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకు ఎన్నికల నియమావళిపై కనీస అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. టీడీపీ అధినేతకు ఓటమి భయం పట్టుకుందని.. కనుకనే అల్లర్లు సృష్టించి ఈ ఎన్నికలలో గెలుపొందేందుకు కుట్రలు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. విధ్వంసాలు, ఘర్షణలతో ప్రజాతీర్పును మార్చేందుకు ప్రయత్నిస్తే.. చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఎక్కడా దౌర్జన్యకాండ జరగకుండా అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి.. కఠినంగా వ్యవహరించాలని ముందస్తుగా ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని మల్లాది విష్ణు మండిపడ్డారు. సజ్జల మాటలను తెలుగుదేశం లీగల్ సెల్ పూర్తిగా వక్రీకకరించి.. ఆయనపై తప్పుడు కేసు బనాయించిందని నిప్పులు చెరిగారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నదెవరో ఓటర్లకు బాగా తెలుసన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి సైకో అని, గొడ్డలి అని.. ఘర్షణలు సృష్టించేలా నోటికొచ్చినట్లు మాట్లాడిన చంద్రబాబు, కూటమి టీడీపీ నేతలపై నేటికీ కనీస చర్యలు లేవని మల్లాది విష్ణు అన్నారు. వైసీపీ ఇచ్చిన దాదాపు వందకిపైగా ఫిర్యాదులు ఇప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం వద్ద పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కోడ్ ను పదేపదే ఉల్లంఘిస్తున్న చంద్రబాబుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, 48 గంటల పాటు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలని కోరినప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం చూసీచూడనట్లు వ్యవహరించిందన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డిపై పెట్టిన తప్పుడు కేసును తక్షణమే విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి ఉన్నారు.

# గో రక్షకులు కాదు గో భక్షకులుగా మారారు?

● మంగళగిరి రూరల్ పోలీసులపై కోండా నవీనత్ రెడ్డి ఆరోపణలపై ఖండన.
● గోసంరక్షణ పరివార్ రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నాయకులు తోట సురేష్ బాబు




**మంగళగిరి,జూన్ 1 (వార్తాప్రభ) :** మంగళగిరి మండలం కాజా టోల్ గేటు వద్ద బుధవారం తెల్లవారుజామున ఎద్దులు తరలిస్తున్న కంటైనర్ లారీని గో సంరక్షణ పరివార్ సహకారంతో మంగళగిరి రూరల్ పోలీసులు పట్టుకోవటం జరిగిందని గోసంరక్షణ పరివార్ రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నాయకులు తోట సురేష్ బాబు తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద విలేకరులతో సురేష్ బాబు మాట్లాడారు. ఇటీవల గౌరవ హైకోర్టు వారు ఇచ్చినటువంటి ఉత్తర్వులు ప్రకారము నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగింది. గుంటూరు జిల్లా కు సంబంధించి ఎడిషనల్ ఎస్పీ అడ్మిన్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. గో పరివార్ ఇచ్చిన సమాచారంతో రూరల్ పోలీసులు వాహన, మరియు ఎద్దుల తరలింపుకు సంబంధించిన రికార్డులను పరిశీలన జరిపి, నిబంధనాలకు విరుద్ధంగా ఉండటంతో కేసు నమోదు చేయటం జరిగిందన్నారు. గోవుల సంరక్షనార్ధం పోలీసుల సహకారంతో గుంటూరు నగరంలోని వెంగళయపాలెం గోశాలకు తరలించడం జరిగిందన్నారు. మంగళగిరి పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి కోండా నవనీత్ కృష్ణారెడ్డి వాహనం ఎక్కడికో వెళ్లిపోయింది, అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయటంతో పాటు మంగళగిరి రూరల్ పోలీసులపై ఆరోపణలు చేయాటాన్ని తోట సురేష్ బాబు తీవ్రంగా ఖండించారు. కొందరు గో సంరక్షణ ముసుగులో గో భక్షకులుగా మారారని ఆరోపిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గో రక్షణ ముసుగులో కొందరూ రాత్రి పగలు కాజా టోల్ గేటు వద్ద గోవులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కొంత మందికి నిత్యం ఇదో దినచర్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ఘటనల వివరాలను వెల్లడించారు. గో రక్షణ ముసుగులో వ్యాపారం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గో సంరక్షణ ముసుగులో వ్యాపారం చేసే వారి విషయంలో పోలీసులు, మీడియా ప్రతినిధులు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు.



కృష్ణా జిల్లా ఎస్పీ ఆదేశాలు అనుసారం.. గుడివాడ డివిజన్ డిఎస్పీ సూచనల మేరకు గుడివాడ పట్టణ వన్ టౌన్ సీ.ఐ. కె. ఇంద్ర శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గుడివాడ ధనియాల పేట న్యూ కాలనీ లో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న దృశ్యం. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్ళి పూర్తిగా తనిఖీలు నిర్వహించి, వేరే ప్రాంతాల నుంచి ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఉన్నచో వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఎస్సైలు మరియు పోలీసుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూన్ 1 (వార్తాప్రభ) :**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188